LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,262 | పేజీలు -12 | శుక్రవారం -24 - జూలై - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టం ప్రధాని మోదీ

- విద్యార్థుల భవిష్యత్తే అత్యంత ముఖ్యమన్న మోదీ
- పేపర్ లీక్ కేసులకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన



- వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలకు ఆదేశాలు
- విద్యార్థుల ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయమన్న ప్రధాని

## ఇరాన్‌పై విరుచుకుపడ్డ అమెరికా దళాలు..
## హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత!



ఇరాన్ సైనిక లక్ష్యాలపై కొనసాగుతున్న వైమానిక దాడులు

ఇరాన్ మౌలిక వసతులను ధ్వంసం చేస్తామని ట్రంప్ హెచ్చరిక

చమురు ఎగుమతులను పూర్తిగా అడ్డుకుంటామన్న ఇరాన్ సైన్యం

అమెరికాలోని 68 శాతం మంది ప్రజలు ఇరాన్‌తో యుద్ధానికి వ్యతిరేకం

## ఎర్రసముద్రంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న మంటలు

వాణిజ్య నౌకలను టార్గెట్ చేసిన హౌతీ రెబెల్స్..




ఎర్రసముద్రంలో ట్యాంకర్‌పై దాడి, మంటలార్పేందుకు యత్నం

క్షిపణి దాడికి పాల్పడినట్లు ప్రకటించిన హౌతీ తిరుగుబాటుదారులు

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదు?

## రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయింది

- ★ ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉంది
- ★ ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయి
- ★ "నాకు రెండు ఓట్లు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు..
- ★ దానిపై ఫిర్యాదు ఇవ్వమనండి. తప్పుడు ఫిర్యాదు అయితే లోపల వేయిస్తా



హైదరాబాద్: రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. మిగతా 2 లో

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ భేటీ..

## 25కు పైగా కీలక అంశాలపై చర్చ



అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల భర్తీకి సంబంధించి పలు కీలక అంశాలపై ఈ భేటీలో చర్చిస్తున్నారు. నిరుద్యోగులకు ఊరటనిస్తూ, రాష్ట్రంలో రెండో దశ కింద 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కేబినెట్ ఆమోదముద్ర వేయనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో... చేనేత కార్మికులను ఆదుకునే లక్ష్యంతో రూపొందించిన 'నేతన్న భరోసా' పథకంపై కూడా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మిగతా 2 లో



## ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రతి వర్షపు చుక్కనూ కాపాడుకుందాం

- ఎల్‌నినో కారణంగా తెలంగాణలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్న పొన్నం
- అధికారులకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

# 'సీసీఐ' పునరుద్ధరణపై ప్రభుత్వ వైఖరేంటి?

## ముఖ్యమంత్రికి కేటీఆర్ లేఖ

ఒక్క ఓటరూ.. జాబితా నుంచి తొలగిపోకూడదు..

రాష్ట్ర ప్రభుత్వ స్పందన కోసం కేంద్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్న పరిస్థితుల్లో.. దీనిపై ప్రభుత్వ వైఖరేమిటో స్పష్టం చేయాలి"



పార్టీ నాయకులతో సమీక్షిస్తున్న కేటీఆర్

హైదరాబాద్: ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారం పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ మిగతా 2 లో




## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు

కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ

దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా

తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం

యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ

ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు మిగతా 2 లో



## ప్రభుత్వ బడి నుంచి లూనార్ మిషన్‌కు.. ఏపీ విద్యార్థినిపై మంత్రి లోకేశ్ ప్రశంసలు

- గ్లోబల్ లూనార్ మిషన్‌కు ఏపీ విద్యార్థిని ఎంపిక
- ధవళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కందుల జెస్సీ
- మిషన్ శక్తిశాట్ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పనిచేయనున్న వైనం



# విద్యా వ్యవస్థను కేంద్రం ధ్వంసం చేసింది

## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ కౌంటర్

యువత భవిష్యత్తుకు హాని చేసిందే మీరు..

ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్

విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని పట్టు

ఆందోళనకారులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఢిల్లీ: యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టబోమంటూ నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని మోదీ వ్యాఖ్యలకు మిగతా 2 లో

# జలవివాదాలపై కీలక ముందడుగు...

## తుంగభద్ర సమస్యలపై ఈనెల 27న ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష

- భేటీ కానున్న ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు
- ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల మధ్య త్వరలో కీలక భేటీ
- గోదావరి-కావేరి అనుసంధానం, ఇతర ప్రాజెక్టులపై ప్రధాన చర్చ
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఏపీ నిర్ణయం
- కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో జరగనున్న సమావేశం



హైదరాబాద్/అమరావతి: దక్షిణాది రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారం దిశగా కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి మిగతా 2 లో




## ప్రపంచ అనిశ్చితుల మధ్యా భారత్ బలంగా ముందుకు సాగుతోంది: ఆర్‌బీఐ

వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్న ఆర్‌బీఐ

జూన్ వరకు ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగినట్లు వెల్లడి

పారిశ్రామిక, సేవారంగాల పనితీరు స్థిరంగా ఉందని భరోసా

ఎగుమతులు, దిగుమతుల్లో వృద్ధి కొనసాగిందని వెల్లడి

ఎఫ్‌డీఐ, ఎఫ్‌పీఐ పెట్టుబడులు పెరిగినట్లు తెలిపిన ఆర్‌బీఐ

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# వర్షాలు, వరదలతో అసోం విలవిల
## 41కి చేరిన మృతుల సంఖ్య

ఢిల్లీ: అసోంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వినాశనాన్ని సృష్టిస్తున్నాయి. నదులన్నీ ఉగ్రరూపం దాల్చి ప్రమాద హెచ్చరిక స్థాయిలను దాటి ప్రవహిస్తుండటంతో రాష్ట్రంలో వరద పరిస్థితి అత్యంత విషమంగా మారింది. వేలాది మంది ఇళ్లను వదిలి దిక్కుతోచని స్థితిలో చిక్కుకుపోయారు. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం... గడిచిన 24 గంటల్లోనే నలుగురు చిన్నారులతో సహా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో వరదల కారణంగా సంభవించిన మొత్తం మరణాల సంఖ్య 41కి చేరుకుంది. తాజా మరణాల్లో శివసాగర్ జిల్లాలో ముగ్గురు, జోర్హాట్‌లో ముగ్గురు, చరైడియో జిల్లాలో ఇద్దరు, ధేమాజీ, కర్బీ అంగ్లాంగ్ జిల్లాల్లో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు మరో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు సహా మొత్తం ఆరుగురు వరద నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లోని 40 రెవెన్యూ సర్కిళ్ల పరిధిలోని దాదాపు 939 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. మొత్తం 6.53 లక్షలకు పైగా ప్రజలు ఈ వరదల దాటికి తీవ్రంగా ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర నదితో పాటు దాని ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. నంగ్లామురాఘాట్ వద్ద 'దిసాంగ్' నది తన ఆల్-టైమ్ రికార్డు స్థాయి ప్రమాదకర మట్టాన్ని దాటి ప్రవహిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అలాగే బుర్హిదిహింగ్, దిఖౌ, ధన్సిరి, కుషియారా నదులు కూడా ప్రమాదకర హెచ్చరిక స్థాయిలను దాటి దిగువ ప్రాంతాలను ముంచెత్తుతున్నాయి. బాధిత జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 487 రిలీఫ్ క్యాంపులు, పంపిణీ కేంద్రాలలో దాదాపు 3.13 లక్షల మంది ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు 1.38 లక్షలకు పైగా మూగజీవాలు కూడా ఈ వరదల వల్ల ప్రభావితమయ్యాయి. ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసేన, ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ బృందాలు రంగంలోకి దిగి ఒక్కరోజే 8,400 మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. వరద ధాటికి 53 రోడ్లు, 6 కట్టలు పూర్తిగా ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది.

# ప్రపంచ అనిశ్చితుల మధ్యా
## భారత్ బలంగా ముందుకు సాగుతోంది: ఆర్‌బీఐ

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. భారత్ ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పేర్కొంది. జూన్ వరకు దేశ ఆర్థిక కార్యకలాపాల్లో వృద్ధి కొనసాగిందని, పారిశ్రామిక, సేవారంగాల పనితీరు బలంగానే ఉందని జులై బులెటిన్‌లో వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు కొన్ని ప్రాంతాల్లో అసమానంగా కురుస్తున్నప్పటికీ.. తగినన్ని ఆహార ధాన్య నిల్వలు ఉండటంతో ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభావం పరిమితంగానే ఉండొచ్చని తెలిపింది. 2026-27 తొలి త్రైమాసికంలో ఎగుమతులు, దిగుమతులు గణనీయంగా పెరగడంతో విదేశీ వాణిజ్యం బలంగా కొనసాగుతోందని పేర్కొంది. ఇటీవల అమల్లోకి వచ్చిన భారత్-బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం, ఇతర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల్లో పురోగతి దీనికి మరింత ఊతమివ్వొచ్చని అంచనా వేసింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసం తిరిగి బలపడుతున్న సంకేతమని ఆర్‌బీఐ పేర్కొంది. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగినా, ప్రధాన ఇన్‌ఫ్లేషన్ మాత్రం దిగువ స్థాయిలోనే ఉందని వెల్లడించింది. దేశీయ డిమాండ్, పారిశ్రామిక, సేవారంగాల స్థిరమైన పనితీరు కారణంగా ప్రపంచ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటోందని, విదేశీ రంగానికి సంబంధించిన కీలక సూచీలు కూడా స్థిరంగా ఉన్నాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

# ఎర్రసముద్రంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న మంటలు

ఢిల్లీ: ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలపై దాడుల పరంపర మళ్లీ తీవ్రరూపం దాల్చింది. సౌదీ అరేబియా నైరుతి తీరంలో ప్రయాణిస్తున్న ఒక చమురు ట్యాంకర్‌పై గుర్తుతెలియని క్షిపణి లేదా డ్రోన్ దాడి జరగడంతో అందులో భారీగా మంటలు చెలరేగాయని యునైటెడ్ కింగ్‌డమ్ మేరిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎంటీవో) ధ్రువీకరించింది. సౌదీలోని అల్ షుకైక్ ప్రాంతానికి నైరుతి దిశలో సుమారు 70 నాటికల్ మైళ్ల (130 కిలోమీటర్లు) దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదృష్టవశాత్తూ ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, సముద్ర పర్యావరణానికి కూడా ఇప్పటివరకు ఎలాంటి విఘాతం కలగలేదని అధికారులు ప్రకటించారు. ఘటన జరిగిన వెంటనే సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. సౌదీ అరేబియాకు చెందిన రెండు చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుని తామే సైనిక దాడి జరిపినట్లు యెమెన్‌కు చెందిన హౌతీ రెబెల్స్ వర్గం అధికారికంగా వెల్లడించింది. సౌదీ ప్రభుత్వం తమ అధీనంలో ఉన్న ప్రాంతాలపై దిగ్బంధం విధించిందనే ఆరోపణలతో, సౌదీకి చెందిన నౌకలపై సముద్ర నిషేధాన్ని విధిస్తున్నట్లు రెండు రోజుల క్రితమే హౌతీలు ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ దాడి జరిగింది. కీలకమైన బాబ్ ఎల్-మండేబ్ జలసంధికి సమీపంలో ఈ దాడి జరగడంతో పశ్చిమాసియాలో సముద్ర మార్గ భద్రతపై అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ప్రసిద్ధ నౌకాయాన విశ్లేషణ సంస్థ 'క్ప్లెర్' కథనం ప్రకారం.. సెక్యూరిటీ పరిస్థితులు వేగంగా దిగజారడంతో హార్మూజ్ జలసంధి, బాబ్ ఎల్-మండేబ్ జలసంధి రెండింటి ద్వారా జరిగే ఓడల రాకపోకలు గణనీయంగా పడిపోయాయి. హౌతీల హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్ సమీపంలో అనేక వాణిజ్య నౌకలు తమ ప్రయాణాన్ని నిలిపివేసి వెనక్కి మళ్లినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కీలక జలసంధులలో నిరంతరం జరిగే దాడుల వల్ల గ్లోబల్ షిప్పింగ్ మార్గాలు మారిపోవడమే కాకుండా, సరుకు రవాణా ఛార్జీలు (ఫ్రైట్ ఛార్జీలు) విపరీతంగా పెరిగి అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నీట్‌ను రద్దు చేయాల్సిందే
## జంతర్ మంతర్ విద్యార్థుల ఆందోళనకు స్టాలిన్ మద్దతు

తమిళనాడు: దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'నీట్ పరీక్షను రద్దుచేయాలంటూ' ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పోరాటానికి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ అండగా నిలిచారు. ఆందోళన బాట పట్టిన యువతకు తన పూర్తి మద్దతు ప్రకటిస్తూ 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును త్రిశంకు స్వర్గంలో పడేసిన నీట్‌ను పూర్తిగా రద్దు చేయడమే ఈ సమస్యకు అసలైన పరిష్కారమని స్పష్టం చేశారు. "రాష్ట్రాల విద్యా విధానాలను గౌరవించండి.. నీట్‌ను వెంటనే రద్దు చేయండి" అని డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికనైతే నీట్ పరీక్షను దేశంలోకి తీసుకొచ్చారో, ఆ ఆశయాలన్నింటినీ ఈ వ్యవస్థ పూర్తిగా నీరుగార్చిందని స్టాలిన్ ఆరోపించారు. సమాన విద్యా అవకాశాలు, పారదర్శకత, నాణ్యమైన విద్య అన్నవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా ఈ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, కేవలం వేల కోట్ల రూపాయల కోచింగ్ సెంటర్ల ఆధిపత్యానికి నీట్ రెడ్ కార్పెట్ పరిచిందని మండిపడ్డారు. విద్యార్థులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల డాక్టర్ కలలను నీట్ తుంచేస్తోందని.. సామాజిక న్యాయం నిలబడాలన్నా, రాష్ట్రాల హక్కులు కాపాడబడాలన్నా నీట్ రద్దు అనివార్యమని తేల్చిచెప్పారు. ఇకనైనా కేంద్రం తన మొండివైఖరిని వీడాలని కోరుతూ, 'Ban NEET, Save Students' నినాదంతో విద్యార్థుల వైపు నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో
## ఆడుకునే వారిని వదిలిపెట్టం ప్రధాని మోదీ

ఢిల్లీ: నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. విద్యార్థుల సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే ముఖ్యమైనది ఏదీ లేదని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలకు పాల్పడే వారిపై వేగంగా, కఠినంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో.. 'పేపర్ లీక్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి నిందితులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాము' అని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుందని, ఈ నిర్ణయం కూడా అందులో భాగమని మోదీ అన్నారు. యువత భవిష్యత్తుతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్‌మంతర్‌లో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# క్షమాపణ చెప్పకుంటే లీగల్ నోటీసు పంపుతా..
## రేవంత్‌కు కేటీఆర్ హెచ్చరిక



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు తన లీగల్ టీమ్ ద్వారా ముఖ్యమంత్రికి నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. కొడంగల్‌లో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ కేటీఆర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు గానీ, తన కుటుంబానికి గానీ, తనకు గానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీలాంటి సున్నితమైన అంశంపై ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి చౌకబారు రాజకీయాల కోసం అసత్యాలను ప్రచారం చేయడం తగదన్నారు. కనీసం ఒక్కసారైనా ముఖ్యమంత్రిలా వ్యవహరించాలని రేవంత్ రెడ్డికి సూచించారు. తనపై తరచూ అసత్యకరమైన, అర్థంలేని ఆరోపణలు చేసినప్పటికీ ప్రతి సందర్భంలోనూ సంయమనం పాటించానని కేటీఆర్ పేర్కొన్నారు. తాను మౌనంగా ఉండటాన్ని బలహీనతగా భావించవద్దన్నారు. "బురదలో కప్పే పట్టడం నాకు ఇష్టం ఉండదు. అందుకే చాలా సందర్భాల్లో స్పందించను" అని వ్యాఖ్యానించారు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ భేటీ..

మొదటి పేజి తరువాయి

మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాదాపు 25కు పైగా అజెండా అంశాలపై ముఖ్యమంత్రి, మంత్రులు విస్తృతంగా చర్చిస్తున్నారు. వీటితో పాటు బాపట్ల జిల్లా వెదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనను కూడా మంత్రివర్గం పరిశీలించనుంది. శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు కేటాయించిన స్థలం లీజు కొనసాగింపు, 15వ ఆర్థిక సంఘం నిధులతో అగ్నిమాపక శాఖకు కొత్త వాహనాలు, ఆధునిక పరికరాలు కొనుగోలు చేసే అంశాలు కూడా అజెండాలో ఉన్నాయి. సమావేశం ముగిసిన అనంతరం కేబినెట్ తీసుకున్న ముఖ్య నిర్ణయాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించనుంది.

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం
## ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..

ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024' కింద విచారించనున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది. నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. "యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ బడి నుంచి లూనార్ మిషన్‌కు..
## ఏపీ విద్యార్థినిపై మంత్రి లోకేశ్ ప్రశంసలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అరుదైన అంతర్జాతీయ ఘనతను సొంతం చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కందుల జెస్సీ, ప్రపంచంలోనే మొట్టమొదటి గ్లోబల్ ఆల్-గర్ల్స్ లూనార్ క్యూబ్‌శాట్ మిషన్ అయిన 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికయ్యారు. ఈ మిషన్‌లో భాగంగా జెస్సీ శాటిలైట్ రూపకల్పనలో అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలిసి పనిచేయనున్నారు. ఈ శాటిలైట్‌ను అక్టోబర్ 11న శ్రీహరికోటలోని 'షార్' కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అంతరిక్ష ప్రయోగంలో భాగస్వామి కావడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. జెస్సీని అభినందిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రశంసలు కురిపించారు. "విద్యా రంగంపై మేం ఎందుకు ఇంతగా పెట్టుబడి పెడుతున్నామో అప్పుడప్పుడు ఇలాంటి కథలు గుర్తుచేస్తుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల నుంచి అంతర్జాతీయ అంతరిక్ష మిషన్‌కు ఆమె ప్రయాణం, కలలు కనే ప్రతి యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. "జెస్సీ, నువ్వు ఆంధ్రప్రదేశ్ గర్వపడేలా చేశావు. చంద్రుడిని, ఆపై శిఖరాలను అందుకోవాలని ఆశిస్తూ నీకు శుభాకాంక్షలు" అంటూ లోకేశ్ తన పోస్టులో అభినందనలు తెలిపారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రతి వర్షపు
## చుక్కనూ కాపాడుకుందాం

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో తలెత్తిన ఈ మార్పుల దృష్ట్యా ప్రజలకు, రైతులకు నీటి ఎద్దడి రాకుండా అధికారులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఐఓసీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, తాగునీటి పరిస్థితులపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. సమీక్ష సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తాగునీటి కొరతతో పాటు పశువులకు గ్రాసం లభించక ఇబ్బందులు ఎదురయ్యే సూచనలు ఉన్నాయని అధికారులను హెచ్చరించారు. రాబోయే జూన్ నెల వరకు వర్షాలు పడే అవకాశం తక్కువగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని వెల్లడించారు. ఈ కరవు పరిస్థితులను తట్టుకోవాలంటే రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసేలా అధికారులు వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జలమట్టాలను మళ్లీ పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందడుగు వేయాలని పొన్నం తెలిపారు. 'వీబీజీ రాంజీ' ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని ప్రతి ఊరిలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలని, పడిన ప్రతి వర్షపు బొట్టునూ వృథా కాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా, పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# విద్యా వ్యవస్థను కేంద్రం ధ్వంసం చేసింది

ఢిల్లీ: యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టబోమంటూ నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని మోదీ వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. దేశ యువత భవిష్యత్తుకు హాని చేసిందే మీరంటూ ఘాటు విమర్శలు గుప్పించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్' వేదికగా స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్.. దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన వారిని రక్షించిందని పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయని రాహుల్ పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, జంతర్‌మంతర్‌లో ఆందోళన చేసిన విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్ పేపర్ లీక్ కేసుల్లో వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని అంతకుముందు మోదీ ప్రకటించారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టబోమని పేర్కొన్నారు. మోదీ ప్రకటన వెలువడిన కాసేపటికే రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# జలవివాదాలపై కీలక ముందడుగు...

మొదటి పేజి తరువాయి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ త్వరలో సమావేశం కానున్నారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చొరవతో ఈ భేటీ జరగనుండటం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం, పోలవరం-బనకచర్ల లింక్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, తుంగభద్ర బేసిన్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీఆర్ పాటిల్ ఇప్పటికే సీఎం చంద్రబాబుకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా సమ్మక్క సాగర్ నుంచి నాగార్జున సాగర్‌కు, అలాగే పోలవరం నుంచి బనకచర్ల, సోమశిలకు నీటిని తరలించే లింకులపై చర్చించనున్నారు. ఈ భేటీకి ముందు తెలుగు రాష్ట్రాల మధ్య సహకార ధోరణికి సూచనగా, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం. దీనిద్వారా సుమారు 88 టీఎంసీల నీటి కేటాయింపునకు మార్గం సుగమం కానుంది. మరోవైపు, తుంగభద్ర జలాశయంలో పూడికతీత, రిజర్వాయర్ల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించేందుకు ఈనెల 27న ఢిల్లీలో ఒక ఉన్నత స్థాయి కమిటీ సమావేశం కానుంది.

# ఇరాన్‌పై విరుచుకుపడ్డ అమెరికా దళాలు..
## హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరిన నేపథ్యంలో, ఇరాన్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దళాలు తమ దాడులను మరింత తీవ్రతరం చేశాయి. ప్రాంతీయ జలాల్లో ప్రయాణించే పౌర, వాణిజ్య నౌకలపై ఇరాన్ బెదిరింపులను పూర్తిగా అణచివేసేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ ద్వారా స్పందిస్తూ.. హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే ఏ నౌకపైనైనా ఇరాన్ క్షిపణులు, రాకెట్లు లేదా డ్రోన్లతో దాడులు చేస్తే, దానికి నిరసనగా ఇరాన్‌లోని లేదా రాజధాని టెహ్రాన్ సమీపంలోని ఒక వంతెనను లేదా పవర్ ప్లాంట్‌ను అమెరికా బాంబులతో పూర్తిగా ధ్వంసం చేస్తుందని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ప్రధాన సైనిక విభాగం ఖాసిమ్ అల్-అన్బియా తీవ్రంగా మండిపడింది. అమెరికా తమ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే, పశ్చిమాసియా నుంచి జరిగే చమురు ఎగుమతులన్నింటినీ పూర్తిగా అడ్డుకుంటామని, ప్రాంతీయ ఇంధన, విద్యుత్ నెట్‌వర్క్‌లను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చర్యలు యుద్ధాన్ని మరింత విస్తరింపజేస్తాయని స్పష్టం చేసింది. మరోవైపు ఇరాన్‌తో ఈ యుద్ధం అనవసరమని, దీనికి మద్దతు ఇవ్వలేమని 68 శాతం మంది అమెరికన్లు అభిప్రాయపడినట్లు వాషింగ్టన్ పోస్ట్ సర్వే పేర్కొంది. ఇరుదేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పరాకాష్ఠకు చేరడంతో బహ్రెయిన్, సౌదీ అరేబియాల్లో ప్రమాద హెచ్చరికగా సైరన్లు మోగాయి.

# చేనేత కార్మికుల కోసం
## 'నేతన్న భరోసా' పథకానికి ఆమోదం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం అమరావతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచే 'నేతన్న భరోసా' పథకానికి పచ్చజెండా ఊపిన కేబినెట్, రెండో దశ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశాన్ని మాత్రం మరింత అధ్యయనం కోసం మంత్రివర్గ ఉపసంఘానికి అప్పగించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం, 'నేతన్న భరోసా' పథకం కింద 50 ఏళ్లలోపు వయసున్న దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న చేనేత కార్మికులకు ఏటా రూ. 25,000 ఆర్థిక సాయం అందించనున్నారు. ఇక, 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేసి, నివేదిక సమర్పించాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని సీఎం ఆదేశించారు. ఉపసంఘం నివేదిక అందిన తర్వాత, తదుపరి కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. దీంతో పాటు పలు ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ. 641.10 కోట్లు, హెచ్ఎన్ఎస్ ఎస్ఎస్ ఫేజ్-2 పనులకు పెరిగిన అంచనా వ్యయం రూ. 312 కోట్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పుష్కరాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కోసం రూ. 50 కోట్లు మంజూరు చేశారు. ఇతర ముఖ్య నిర్ణయాలలో భాగంగా, వెదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆమోదముద్ర వేశారు. శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు మున్సిపల్ స్థల లీజును కొనసాగించేందుకు అంగీకరించారు. అలాగే, ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ. 300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించారు. విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీల జాబితాలో చేర్చే ఆర్డినెన్స్‌పైనా చర్చించారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు
## డిమాండ్ చేయలేదు?: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. మీడియాతో సీఎం చిట్‌చాట్ నిర్వహించారు. తనకు రెండు చోట్ల ఓటు ఉన్నట్లు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపైనా రేవంత్‌రెడ్డి స్పందించారు. "నాకు రెండు ఓట్లు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు.. దానిపై ఫిర్యాదు ఇవ్వమనండి. తప్పుడు ఫిర్యాదు అయితే లోపల వేయిస్తా. కలెక్టర్‌కు దరఖాస్తు చేసి నా ఓటును బదిలీ చేయించుకున్నా. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలి. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదు?భాజపా నేతల మధ్య అంతర్గత కొట్లాటలు జరుగుతున్నాయి. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారు." అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# 'సీసీఐ' పునరుద్ధరణపై ప్రభుత్వ వైఖరేంటి?

హైదరాబాద్: ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారం పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ విధానమేంటో స్పష్టం చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బుధవారం కేటీఆర్ లేఖ రాశారు. "సీసీఐ పునరుద్ధరణ అనేది కేవలం ఒక పరిశ్రమకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. ఇది వేల కుటుంబాల జీవనాధారం. ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామిక భవిష్యత్తు, తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ఇది అత్యంత కీలకమైన అంశం. అందుకే ఈ సిమెంట్ పరిశ్రమను పునరుద్ధరించాలనే ఏకైక లక్ష్యంతో.. సీసీఐ సాధన సమితి ప్రతినిధులతో కలిసి భారాస నేతల బృందం దిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందజేసింది. కేంద్ర మంత్రితో చర్చల సందర్భంగా అత్యంత కీలకమైన అంశం వెలుగులోకి వచ్చింది. సీసీఐ పునరుద్ధరణకు కేవలం రూ.250 కోట్ల పెట్టుబడిని పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే ఇది సాధ్యమవుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ దిశగా ఎలాంటి ప్రతిపాదనలు అందకపోవడం వల్లే ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందన కోసం కేంద్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్న పరిస్థితుల్లో.. దీనిపై ప్రభుత్వ వైఖరేమిటో స్పష్టం చేయాలి" అని కేటీఆర్ లేఖలో సీఎంను కోరారు.

ఒక్క ఓటరూ.. జాబితా నుంచి తొలగిపోకూడదు..

సర్ ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే సమయంలో డూప్లికేట్ లేదా అనర్హ ఓటర్లు జాబితాలో ఉండకుండా చూడాలని సూచించారు. ఆగస్టు 3 వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో 'సర్' కార్యక్రమంలో నిమగ్నం కావాలని తెలిపారు. సర్ కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో హైదరాబాద్‌లోని నివాసంలో కేటీఆర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలోని కమిటీ కేటీఆర్‌కు వివరించింది. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# భూమికి దూరంగా జరుగుతున్న చంద్రుడు..
## శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆసక్తికర విషయాలు!

ఢిల్లీ: భూమికి చంద్రుడు ప్రతి ఏడాది సుమారు 3.83 సెంటీమీటర్ల వేగంతో దూరమవుతున్నాడని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇది మనిషి గోర్లు పెరిగే వేగంతో సమానమే అయినప్పటికీ, కోట్లాది సంవత్సరాల వ్యవధిలో భూమిపై గణనీయమైన మార్పులకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అపోలో వ్యోమగాములు 1969-71 మధ్య చంద్రుడిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక లేజర్ రిఫ్లెక్టర్ల సాయంతో గత ఐదు దశాబ్దాలుగా ఈ దూరాన్ని అత్యంత కచ్చితత్వంతో కొలుస్తున్నారు. భూమి నుంచి పంపిన లేజర్ కిరణాలు తిరిగి రావడానికి పట్టే సమయాన్ని లెక్కించి చంద్రుడి కక్ష్యలో వస్తున్న మార్పులను గుర్తిస్తున్నారు. శాస్త్రవేత్తల ప్రకారం దీనికి ప్రధాన కారణం భూభ్రమణం, చంద్రుడి గురుత్వాకర్షణ, సముద్ర అలల ప్రభావం (టైడల్ ఫ్రిక్షన్). భూమి తన అక్షంపై వేగంగా తిరగడం వల్ల చంద్రుడికి కొద్దికొద్దిగా అదనపు శక్తి చేరి, అది క్రమంగా మరింత ఎత్తైన కక్ష్యలోకి వెళ్లిపోతోంది. అదే సమయంలో భూభ్రమణ వేగం స్వల్పంగా తగ్గుతోంది. ఈ ప్రక్రియ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో భూమిపై పలు మార్పులు కనిపించనున్నాయి. రోజు నిడివి క్రమంగా పెరుగుతుంది. ప్రస్తుతం ప్రతి శతాబ్దానికి ఒకటి నుంచి రెండు మిల్లీ సెకన్ల మేర రోజు పొడవు పెరుగుతోందని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 100 కోట్ల సంవత్సరాల క్రితం భూమిపై ఒక రోజు కేవలం 19 గంటలే ఉండేదని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మరో కీలక మార్పు సంపూర్ణ సూర్యగ్రహణాలు అంతరించిపోవడం. ప్రస్తుతం చంద్రుడు, సూర్యుడు భూమి నుంచి దాదాపు ఒకే పరిమాణంలో కనిపించడం వల్లే సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతోంది. కానీ చంద్రుడు మరింత దూరమైతే దాని పరిమాణం చిన్నగా కనిపిస్తుంది. దీంతో సుమారు మరో 60 కోట్ల సంవత్సరాల తర్వాత భూమిపై సంపూర్ణ సూర్యగ్రహణాలు కనిపించవని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అలాగే చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావం తగ్గడంతో సముద్ర అలల తీవ్రత కూడా క్రమంగా తగ్గే అవకాశం ఉంది. ఇది తీరప్రాంత జీవవ్యవస్థలు, సముద్ర జీవుల పునరుత్పత్తి చక్రాలు, మత్స్య సంపదపై దీర్ఘకాలంలో ప్రభావం చూపే అవకాశముందని పరిశోధకులు పేర్కొంటున్నారు. అయితే ఈ మార్పులన్నీ లక్షల, కోట్ల సంవత్సరాల కాలంలో చోటుచేసుకుంటాయని, ప్రస్తుతం మనుషులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం చంద్రుడు దూరమవుతున్న ప్రక్రియ అత్యంత నెమ్మదిగా కొనసాగుతోందని తెలిపారు.

# ఢిల్లీ విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా పేరుపల్లి గ్రామంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

కారేపల్లి సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి వై. ప్రకాష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 23 : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పేరుపల్లి గ్రామంలో మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నీట్ పేపర్ లీకేజీ అయ్యి వేలాదిమంది విద్యార్థుల కుటుంబాలను వారి భవిష్యత్తును బజారు పాలు చేసి 23 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులు ఢిల్లీ పార్లమెంట్ ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తు నిరసన తెలియజేస్తున్న వారిపై బిజెపి మోడీ ప్రభుత్వం వాసవిక రాక్షస నిర్బంధాన్ని ప్రయోగించి కేంద్ర ప్రభుత్వ పోలీస్ బలగాలు ఆర్ఎస్ఎస్ గుండాలు కలసి విచక్షణ రహితంగా మహిళలని చూడకుండా భాష్పవాయులు ప్రయోగించి లాఠీచార్జి జరిపి వందలాదిమంది విద్యార్థి విద్యార్థు లను స్పృహ తప్పి పోయిన వదిలిపెట్టకుండా లాఠీలతో కొట్టి గాయ పరచి అరెస్టుల పర్వం కొనసాగించినారని, ఇది మోడీ ప్రభుత్వం యొక్క పాలన నిదర్శనమని ఇంత జరిగినా ఇప్పటివరకు విద్యార్థుల యొక్క సమస్యలకు పరిష్కార మార్గం చూయించలేదని వెంటనే వీటన్నిటికీ ప్రధాని మోడీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. అలాగే చనిపోయిన విద్యార్థులకు కోటి రూపాయల చొప్పున ఎక్స్రేసియా చెల్లించాలని , లాటి చార్జీకి బాధ్యులైన పోలీస్ అధికారు లను సస్పెండ్ చేయాలని గాయపడిన వారికి వైద్య సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, విద్యార్థుల యొక్క మౌలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి , వై జానకి, అలెం గురువయ్య , చంద్రయ్య , కోటేశ్వరరావు , నాగేశ్వరరావు , సంపత్ , వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహింపు

యూవజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్ష నాయక్





ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 23 : సింగరేణి మండలం,భాగ్యనగర్ తండా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ మరియు అజ్మీర చరణ్ జన్మదినం సందర్భంగా,వారి జ్ఞాపకార్థంగా అజ్మీర భద్రమ్మ -- గణేష్ దంపతుల ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సబ్ హెల్త్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుగులోత్ హర్ష నాయక్ మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం.మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం తలసేమియా చిన్నారులకు ప్రాణదానంగా మారుతుంది. ప్రతి ఆరోగ్యవంతుడూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమనే విషయాన్ని గుర్తుచేస్తూ,రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ రక్తదాన శిబిరానికి యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.అధిక సంఖ్యలో యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి పెంట్రా అనిల్ కుమార్,డాక్టర్ సిద్ధార్థ,క్యాంపు నిర్వాకులు నరేష్,ఏఎన్ఎం గుగులోత్ నీలాబాయి,కృష్ణవేణి,స్థానిక 10వార్డు సభ్యురాలు గుగులోత్ జ్యోతిరాములు,మాజీ 10వార్డ్ సభ్యులు గుగులోత్ రవి నాయక్,స్థానిక నాయకులు బానోత్ రాందాస్ నాయక్,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్,ఫణి కుమార్,జంకిలాల్, మధు,సుష్, మశీగ్య,అశోక్,వీరన్న,రవీందర్,వీరు,సాయి,సిద్ధూ,బావుసింగ్,జామ,రాంబాబు,అనిల్,విగ్నేష్,ఆశ వర్కర్లు రాజేశ్వరి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# భాధితురాలుకి సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 23 : కారేపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన జోగ మల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సహకారంతో మంజూరైన 48 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును గురువారం స్థానిక సర్పంచ్ మూడ్ కిషోర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ చేతుల మీదుగా బాధితురాలు మల్లమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదలు కూడా మెరుగైన వైద్యం పొందాలనే ఉద్దేశంతో, వారికి వైద్యం ఆర్థికంగా భారం కాకూడదని ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు సహాయం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీరా ఈర్యా, సురేందర్ రెడ్డి ,బాణోత్ నవీన్, కుంజా రామకృష్ణ ,అజ్మీరా సుమన్, మూడ్ కిరణ్ పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో స్వచ్ఛ గాలికి కార్యాచరణ వేగం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,జూలై 23 :-జాతీయ స్వచ్ఛ గాలి కార్యక్రమం (చీజూగ్రా) అమలును మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన చర్యల పురోగతిని పరిశీలించడంతో పాటు, రానున్న ఆర్థిక సంవత్సరానికి అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికలను అధికారులు ఖరారు చేశారు.సమావేశంలో వాయు కాలుష్య నియంత్రణకు వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, గాలి నాణ్యత మెరుగుదలకు ప్రాధాన్య చర్యలను వేగవంతం చేయడం, అవసరమైన నిధుల ప్రతిపాదనలను సిద్ధం చేయడం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని పెంచే అంశాలపై చర్చించారు.వాయు కాలుష్య నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన మల్కాజిగిరి నిర్మాణానికి ప్రభుత్వం, అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో నొక్కిచెప్పారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ఠ కార్యాచరణ.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం, జూలై - 23రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ఠ కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.?వేగంగా నీటి తరలింపు?భద్రాచలం వద్ద ఉన్న



దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ (చీగ్రా) మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు.క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలనగురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు.నీటి ఎద్దడికి తావులేకుండా జాగ్రత్తలఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు ఊరటఎల్ నినో ముప్పు పొంచి ఉన్న వేళ, సాగర్ మెయిన్ బ్రాంచ్ ద్వారా గోదావరి జలాలు వైరా చెరువుకు చేరుతుండటంతో ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట లభించినట్లయింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

ప్రజల హక్కులను నెలరాస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాలి

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్

ఢిల్లీలో రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల అరెస్టులు అప్రజాస్వామికం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ కొత్తూరు మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో

విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న బీజేపీ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటేనే రాజీనామా చేయాలి



కొత్తూర్ జులై 23 ( లోకల్ గైడ్)నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌తో పాటు దేశవ్యాప్తంగా జరిగిన పలు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీల వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,విద్యార్థుల న్యాయమైన హక్కులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసిన ఏఐసీసీ నాయకులు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ కొత్తూరు మున్సిపాలిటీ మరియు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ భవిష్యత్తైన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన పేపర్ లీకేజీ ఘటనలు అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పరీక్షల పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే,పేపర్ లీకేజీల కారణంగా వారి శ్రమ వృథా అవుతోందని అన్నారు.విద్యార్థులకు న్యాయం చేయాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని,ఆ హక్కును కాలరాస్తూ కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం,అరెస్టులు చేయడం బీజేపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని,పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని,పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జనార్దన్ చారి, కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,పీర్లగూడెం మహేష్ గౌడ్, ఎస్బి పల్లి సురేష్,భరత్, పాశం కృష్ణ,ఎస్కే కాజా,చిలకమర్రి నరసింహ,జగన్,విజయపాల్ రెడ్డి,కూన శివకుమార్ గౌడ్,చింత సాయి తేజశ్వర్,పెంటయ్య,నరసింహ గౌడ్,బాలరాజు,రాజు,శివ, లక్ష్మయ్య,తిగాపురం ఆంజనేయులు,సుమన్,అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను పర్వతం వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా పర్వతం లేని మాట్లాడుతూ.. భువనగిరి అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అని కొనియాడారు స్థానిక కార్యకర్తలతో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకోవడంలో చొరవ చూపుతున్నారని తెలిపారు . ఢిల్లీలో పార్లమెంటులో తన గలాన్ని వినిపిస్తున్న కేక పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి అని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందున్న పార్లమెంట్ సభ్యులు తెలిపారు అనంతరం సుమారు 200 మందికి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ ఆజాద్. మిరియాల సైదులు, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా చెరువుగట్టు శ్రీ పార్వతి జనరల్ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వారాల రమేష్ జన్మదిన వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వారాల రమేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్



కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు కీలకం --కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 23:-ఉప్పల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న కార్యక్రమం ఆశించిన వేగంతో సాగడం లేదని, ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు సూచించారు.మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో ూ×= నమోదు కేంద్రాన్ని పరిశీలించారు.ప్రతి ఓటు ఎంతో కీలకమని, ఒక్క ఓటు కూడా వృథా కాకుండా ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. పేరు లేకపోయినా,



వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకునేలా సహకరించాలని కోరారు.పార్టీ నాయకులు, బూత్ స్థాయి ఇన్‌ఛార్జీలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ దీ=ా జూఖితీఎ కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పత్రాల లీకేజ్ కి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమ అరెస్టును నిరసిస్తూ నకిరేకల్ మెయిన్ సెంటర్లో శాంతియుత నిరసన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, ఏఐసీసీ నాయకత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు మానుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య , టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల--మాధవ్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదగోని కొండయ్య , టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లక్ష్మీ సెహగల్ ఆశయ సాధనకు కృషి చేయాలి.
### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, ఇండియన్ నేషనల్ ఆర్మీ రాణి ఝాన్సీ రెజిమెంట్ కమాండర్, మహిళా విముక్తి ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వర్ధంతిని పురస్కరించుకొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ పార్క్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, లక్ష్మీ సెహగల్ స్వాతంత్ర్య సమరంలోనే కాకుండా మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప విప్లవకారిణి అని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ పిలుపుతో ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి రాణి ఝాన్సీ రెజిమెంట్‌కు నాయకత్వం వహించి మహిళల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, మహిళలపై జరుగుతున్న వివక్ష, అన్యాయాలపై నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం లక్ష్మీ సెహగల్‌దని ఆమె తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై పెరుగుతున్న హింస, వివక్షను ఎదుర్కొంటూ సమాన హక్కుల సాధన కోసం లక్ష్మీ సెహగల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పిస్తూ, మహిళల సాధికారత, సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, శ్రీవాణి , మల్లేశ్వరి పౌర్ణమి సుశీల పారిజాత శ్రీవే ణి మల్లేశ్వరి తదితరులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి సంరక్షణపై అవగాహన పెంచడమే లక్ష్యం....మున్సిపల్ కమిషనర్ సైదులు

### స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులకు నీటి సంరక్షణ
### -ప్రజా భాగస్వామ్యం పై వ్యాసరచన ,చిత్రలేఖనం పోటీలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. భావితరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలంటే ప్రతి ఒక్కరిలో నీటి సంరక్షణ పై అవగాహన ప్రజాభాగస్వామ్యం అత్యంత అవసరమని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు పేర్కొన్నారు, నందికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ - ప్రజా భాగస్వామ్యం అనే అంశంపై స్థానిక స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ వర్షపు నీటిని పొదుపు చేయడం నీటి వృధాను అరికట్టడంలో విద్యార్థులు భాగస్వాములై సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బాలాజీ నాయక్ నీటి సంరక్షణ ఆవశ్యకత పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు, పోటీలలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నీటి సంరక్షణ ఆవశ్యకతను తెలుపుతూ వ్యాసాలు రాయడంతో పాటు ఆకట్టుకునే చిత్రాలను గీశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ ప్రిన్సిపాల్ ఏ శివకుమార్, కరస్పాండెంట్ కె నకులరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ నందికొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా....

### కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తూ నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ శ్రేణుల నిరసన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .టిపిసిసి పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లోక సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ కు సంఘీభావంగా నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ అధినేత రాహుల్ గాంధీ పై జరిగిన దాడి ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదనీ,రాజ్యాంగం , ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అన్నారు, ప్రజల తరపున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం దాడులు మరియు కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదని అన్నారు, దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదారణ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అపారమైన ఆదరణను చూసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భయపడుతోందని అందుకే ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తుందని కానీ ప్రజాస్వామ్యాన్ని ఎవరు అనగదొక్కలేరని అన్నారు, రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరొకసారి అధికారంలోకి రావటమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రాక్రమ అరెస్టు నిరసిస్తూ నల్గొండ జిల్లా కేంద్రంలో

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కేవిఆర్ క్యాంపు కార్యాలయం నుండి క్లాక్ టవర్ వరకు భారీ నిరసన ర్యాలీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ పై జరిగిన సంఘటన, దేశ ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి. ఎమ్మెల్సీ శంకర్ నాయక్.నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్, ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టును నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు .శ్రీనగర్ లోని మన ప్రియతమ నేత,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఢిల్లీలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని విమర్శించారు .ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, మారగోని నవీన్ గౌడ్, అల్లి సుభాష్ యాదవ్, ఖయ్యూం బేగ్, ఇబ్రహీం,గుండబోయిన వెంకన్న యాదవ్, ఖలీల్, సమద్, వజ్జ రమేష్ యాదవ్, ఇర్ఫాన్, మామిడి కార్తీక్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, దుబ్బ అశోక్ సుందర్,కరుణాకర్ రెడ్డి, చిన్నాల జానయ్య, ప్రదీప్ నాయక్, సంకు ధనలక్ష్మి, కత్తుల కోటి, ఇబ్రహీం,పాదం అనిల్ కుమార్, వెంకన్న గౌడ్, ముజ్జు, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, పెరికే, అంజయ్య తో పాటు పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరాలు న్యాయవాదులకు ఉపయోగకరం

### ఉచిత మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ఉచిత ఆరోగ్య శిబిరాలను అందుబాటులోకి తీసుకురావడం అనేది న్యాయవాదులకు న్యాయవాద సిబ్బందికి ప్రతి ఒక్కరికి ఉపయోగకరమైన కార్యక్రమం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ అన్నారు.గురువారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆర్.ఎల్. హాస్పిటల్ వారి సహకారంతో నల్లగొండ కోర్టులో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ మాట్లాడుతూ, నేటి సమాజంలో రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో అనేక కొత్త వ్యాధులు విజృంభిస్తున్నాయని అన్నారు. మారుతున్న జీవనశైలి,ఆహారపు అలవాట్లు,మానసిక ఒత్తిడి,కాలుష్య ప్రభావం కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలను అధికంగా ఎదురుకొంటున్నారన్నారు.ఈ ఆధునిక కాలంలో ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో సంపాదించే ఆదాయంలో దాదాపు 25 శాతం వరకు వైద్య చికిత్సలకే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రానున్న రోజుల్లో ఈ భారం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే,వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,చెట్లను పెంచడం,స్వచ్ఛమైన నీరు,గాలి,పోషకాహారం, క్రమబద్ధమైన వ్యాయామం,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.న్యాయవాదులు, న్యాయవాద సిబ్బంది నిరంతరం మానసిక ఒత్తిడి, ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, కోర్టు కార్యకలాపాల్లో తీరికలేని జీవనం గడపడం వల్ల రక్తపోటు,మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు,కంటి సమస్యలు, వెన్నునొప్పి,అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అందువల్ల ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు న్యాయవాదులు,వారి సిబ్బందికి ఎంతో ఉపయోగకరమన్నారు.ఇలాంటి ఉచిత హెల్త్ శిబిరాల ద్వారా ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించి సకాలంలో చికిత్స పొందే అవకాశం లభిస్తుందని,ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని,అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు ఒకే వేదికపై అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఆరోగ్యవంతమైన న్యాయవాది సమాజానికి మరింత సమర్థవంతమైన న్యాయసేవలను అందించగలడని, న్యాయవాదుల ఆరోగ్య పరిరక్షణ కూడా న్యాయవ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించిన నల్లగొండ బార్ అసోసియేషన్ మరియు ఆర్.ఎల్. హాస్పిటల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు.భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను తరచూ నిర్వహించి ప్రతి న్యాయవాది, న్యాయసిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కవిత, సీనియర్ సివిల్ జడ్జి పురుషోత్తమరావు, మున్సిఫ్ జడ్జీలు హిమబిందు, సాయి సేరణ్ తేజ, మేఘన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆకవరపు సతీష్ కుమార్,బచ్చనబోయిన అశోక్ కుమార్, ఉపాధ్యక్షురాలు నూకల సంధ్యారాణి, బార్ అసోసియేషన్ సభ్యులు జనిగల రాములు, పులిజాల కార్తీక్,పందుల సైదులు, మల్లేపల్లి ఆది రెడ్డి,వి.సురేందర్ రెడ్డి, నాంపల్లి నరసింహ,చక్రవర్తి, కే. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పిసా గ్రామ సభలకు ప్రాధాన్యత ఇవ్వాలి...జిఎస్పి మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్..

### పీసా గ్రామ సభల ద్వారానే ఆదివాసీ గ్రామాల అభివృద్ధి...



వాజేడు, లోకల్ గైడ్ :- షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభల సాధికారత ఆదివాసి హక్కుల పరిరక్షణకు పిసా చట్టం రాజ్యాంగబద్ధమైన కవచమని గోండ్వానా సంక్షేమ పరిషత్ వాజేడు మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్ అన్నారు.గురువారం వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామాల్లో ఆదివాసీ యువతతో పద్దం సుధాకర్ సమావేశమై మాట్లాడుతూ. షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజనులకు స్వయం పాలనను అందించడానికి, గ్రామసభలకు విశేష అధికారాలను కల్పించడానికి భారత ప్రభుత్వం 1996లో చేసిన పీసా చట్టం ఆదివాసీ జీవనానికి తోడ్పడుతుందని అన్నారు.ఆదివాసి గ్రామాల అభివృద్ధి పనుల గుర్తింపు,లబ్ధిదారుల ఎంపికలో పిసా గ్రామసభదే తుది నిర్ణయం చేయాలన్నారు.ఆదివాసీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంలో 1/70,పిసా చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీలో గ్రామాల్లో అభివృద్ధి కోసం భూసేకరణకు పిసా గ్రామసభ అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు.గ్రామ పంచాయతీలలో పీసా (పెస) చట్టం--1996 నిబంధనల మేరకు గ్రామసభలను పునరుద్ధరించి, వాటిని క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కోరారు.పీసా చట్టం ప్రకారం గ్రామసభ స్థానిక స్వపరిపాలనకు అత్యంత కీలకమైన వ్యవస్థ. గ్రామ అభివృద్ధి, సహజ వనరుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన వంటి అంశాలలో గ్రామసభ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలో పిసా గ్రామసభలను పునరుద్ధరించి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించాలి అన్నారు. గ్రామసభల ద్వారా గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల గ్రామ పాలన మరింత బలోపేతం అవుతుందని అన్నారు.గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పీసా చట్టం స్ఫూర్తికి అనుగుణంగా గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం రాజబాబు,అరుణ్ కుమార్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ లో ఘనంగా ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి, మీనాక్షి నటరాజన్ కి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొని జన్మదిన వేడుకలను నిర్వహించారు.

## స్కాలర్షిప్ పథకం పై రాష్ట్ర ప్రభుత్వం కుట్ర వ్యతిరేకంగా ఎబివిపి ఉద్యమం.

### ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 11000 కోట్లను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు ప్లకాడుల ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యకు బాసటగా నిలుస్తూ.. 18 లక్షల మంది విద్యార్థులకు అభయంగా నిలిచిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను పన్నుతున్నట్లుగా బ్యాక్ డోర్ పాలిటిక్స్ని చేస్తూ దిగజారుడు పాలనను చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు ఈ పథకం ఎత్తివేయాలని ఆలోచనలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మానుకోవాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ భారీ ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ టెక్నికల్ సెల్ కన్వీనర్ నగేష్, జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ నరేందర్, నగర టెక్నికల్ సెల్ కన్వీనర్ సిద్దు, అక్షయ్, అగస్త్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలను అరెస్టులతో దాచలేరు .....ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

### నీట్ లీకేజీలపై దమ్మపేటలో కాంగ్రెస్ నిరసన
### కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి
### విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం ఆపేది లేదు




లోకల్ గైడ్ : అశ్వారావుపేట కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో చోటుచేసుకుంటున్న వరుస ప్రశ్నాపత్రాల లీకేజీలు కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును తీవ్ర అనిశ్చితిలోకి నెట్టేశాయని, అక్రమాలను అరెస్టులతో దాచలేరని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండిపడ్డారు. విద్యార్థుల వైపు నిలబడి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ?గురువారం దమ్మపేట మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జీలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రజాస్వామ్య విలువల ఉల్లంఘనఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ నీట్ సహా పలు జాతీయ స్థాయి పరీక్షల లీకేజీలపై న్యాయమైన, శాంతియుత నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించడం ఘోరమన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, వారి గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమన్నారు. ?నీట్ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులపై ఆగ్రహం?అక్రమాలను ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు ఇతర నాయకులను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అరెస్టులు, అణచివేతలతో నిజాలను మూసివేయలేరని, విద్యార్థుల హక్కుల రక్షణకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని పునరుద్ఘాటించారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్య ప్రసాద్, మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, మహిళా బి-బ్లాక్ అధ్యక్షురాలు సున్నం లక్ష్మి. సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, రావు గంగాధర్, కేవీ సత్యనారాయణ, వాసం శ్రీను, సాయిల నరసింహారావు, రమేష్ నాయుడు, గోపి, సర్పంచ్‌లు భూషణం, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జానకిరాం, గురుమూర్తి ?వీరితో పాటు పలువురు గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పేద విద్యార్థిని ఉన్నత చదువులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.దేవరకొండకు చెందిన రోజువారీ కూలీల కుమార్తె, ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థిని జర్మనీలో మాస్టర్స్ చదివేందుకు సీటు సాధించినా ఆర్థిక పరిస్థితులు ఆమె కలకు అడ్డంకిగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆపద్బాంధవుడిలా నిలిచారు.ఆమె పడుతున్న కష్టాన్ని, చదువుపై ఉన్న శ్రద్ధను గుర్తించిన మంత్రి .. 'కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా వెంటనే రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించి ఆమె ఉన్నత చదువులకు భరోసా ఇచ్చారు. కష్టపడే తత్వం, ప్రతిభ ఉంటే పేదరికం అడ్డుకాదని.. అలాంటి పేద విద్యార్థుల కలలను సాకారం చేయడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎప్పుడూ ముందే ఉంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఆ విద్యార్థిని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం.

## లీవ్ కోరిన ఉద్యోగినిని తొలగించారన్న ఆరోపణ.. టెక్ మహీంద్రా ముందు ఐటీ ఉద్యోగిని భావన ధర్నా





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 23:- మేడ్చల్‌లోని టెక్ మహీంద్రా సంస్థ తనను అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించిందని ఆరోపిస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని భావన సంస్థ ఎదుట ధర్నాకు దిగిన ఘటనను ప్రధానంగా తెలియజేయడం. చిన్నారి అనారోగ్యంతో సెలవు కోరినందుకే ఉద్యోగం కోల్పోయానని, అనారోగ్య సమయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, బెదిరింపులకు కూడా పాల్పడిందని ఆమె చేసిన ఆరోపణలను ప్రస్తావించడం. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని, తనకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తానని ప్రకటించిన అంశాన్ని పాఠకులకు చేరవేయడం.

## రాహుల్ గాంధీ అరెస్టు,విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ ధర్నా

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు..పలు డిమాండ్లతో ఆందోళన



కేశంపేట,జులై23(లోకల్ గైడ్):కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని ఆరోపిస్తూ,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులు,విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని,బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం,వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని,నీట్ పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని,విద్యార్థులపై లాఠీచార్జ్‌కు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని,విద్యార్థుల భవిష్యత్తును రక్షించేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## వాజేడు లో నాలుగు రకాల చెత్తను వేరు చేసే కార్యక్రమంపై అవగాహన సదస్సు..




. వాజేడు,లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండలం లోని 8 గ్రామ పంచాయతీలకు గాను వాజేడు రైతు వేదిక వద్ద గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, మరియు ఎమ్ పి డబ్ల్యూ సిబ్బందికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అయినది ఇట్టి కార్యక్రమానికి శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీల శ్రీధర్ రావు నలుగు ముఖ్యఅతిథిగా హాజరయ్యా ఇవ్వడం జరిగింది మూడు సంవత్సరాల అభివృద్ధి ప్రణాళికతో పాటు విలేజ్ ప్రొఫైల్ తయారు చేయుట అదే విధంగా ఎస్బిఎం రూల్స్ 2026 పై సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఇంటి వద్దనే నాలుగు రకాల చెత్తను వేరు చేసే కార్యక్రమంపై ఆహ్వానగలు అవగాహన కల్పించడం జరిగింది ఇంటికి ఇంకుడు గుంతలు ప్రతి రైతుకు పంట కుంట ప్రతి ఊరికి ఊట కుంట కార్యక్రమం పై అవగాహన కల్పించి వారిని భవిష్యత్ ప్రణాళికలో వారికి తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎనిమిది గ్రామపంచాయతీలు చీకుపల్లి, ఉమ్మడిదొడ్డి, దూలాపురం,కొంగల మురుమూరు, ఎడ్జెర్లపల్లి పుసూరు, నాగారం గ్రామపంచాయితీ వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## "నూతన హాస్టల్ ప్రారంభం -- ప్రతి విద్యార్థి ఉన్నత విద్య, ఉజ్వల భవిష్యత్తు వైపు మరో ముందడుగు."



పెద్దపల్లి, జూలై 23: (లోకల్ గైడ్ ) విద్యార్థులకు మెరుగైన వసతి, సురక్షితమైన నివాస వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా రంగంపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన నూతన ప్రైవేటు కళాశాల హాస్టల్ భవనాన్ని జిల్లా సంక్షేమ అధికారి రవీందర్ ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రవీందర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి నాణ్యమైన వసతి సౌకర్యాలు అత్యంత అవసరమని తెలిపారు. నూతన హాస్టల్‌లో విశాలమైన గదులు, పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం హాస్టల్‌లోని గదులు, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్ మంథని సహాయ సంక్షేమ అధికారి వెంకటస్వామి వసతి గృహ సంక్షేమ అధికారి సంతోష్ , సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ 50వ ముందస్తు జన్మదిన వేడుకలు..

-రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో

-ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



పెద్దపల్లి: జులై, 23, (లోకల్ గైడ్)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సమాజ సేవే కేటీఆర్ జన్మదిన వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ.. శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. అందు కోసమే కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించమన్నారు. ఈ పోరాటానికి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్, సాయి, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, జూలై - 23(లోకల్ గైడ్ )ప్రభుత్వ అధికారులు తమ విధులను నిర్వహించే సమయంలో ఆటంకాలు కల్పించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ గంట రమేష్ ప్రభుత్వ అధికారిని విధుల నిర్వహణలో అడ్డుకోవడం, అసభ్యకర, అనుచిత పదజాలంతో దూషించడం, బెదిరింపులకు పాల్పడినట్లు సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్, ఎం.బి. ఇంట్రా, పెద్దపల్లి అందజేసిన ఫిర్యాదు మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 37(1)(ఱఱ), 37(1)(ఱఱఱ) ప్రకారం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించగా, అందులో పేర్కొన్న ఆరోపణలు సంబంధిత చట్టంలోని నిబంధనల పరిధిలోకి వస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత సర్పంచ్‌కు కారణం చెప్పాలని కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.షోకాజ్ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజులలోపు లిఖితపూర్వక సంజాయిషీని సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా సంజాయిషీ సమర్పించనట్లయితే, అందుబాటులో ఉన్న రికార్డులు, సాక్ష్యాధారాల ఆధారంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు చట్టబద్ధమైన విధులను నిర్వర్తిస్తారని, వారి విధుల నిర్వహణకు ఆటంకం కల్పించడం, బెదిరించడం లేదా అనుచితంగా ప్రవర్తించడం చట్టరీత్యా తీవ్రమైన విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర గౌరవం, సమన్వయంతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## మధిర పోలీస్ స్టేషన్ ఖమ్మం....



లోకల్ గైడ్. మధిరడాగ్ స్క్వాడ్‌తోగంజాయి, మత్తు పదార్థాలపై డాగ్ స్క్వాడ్‌తో మధిరలో ముమ్మర తనిఖీలుగంజాయి అక్రమ ?రవాణా, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు టౌన్ సీఐ డి.రమేష్మధిర పట్టణంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి శ్రీ సారంగపాణి ఆధ్వర్యంలో మధిర టౌన్ సీఐ డి.రమేష్, ఎస్ఐలు కిషోర్ కుమార్, నవిత, మరియు మధిర టౌన్ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, స్థానిక హోటళ్ళు, పాఠశాలల, కళాశాలల ఆవరణలో ఉన్నటువంటి పాన్ షాప్ లో చాయ్ కొట్లు, కొరియర్ సర్వీస్ స్టాక్ పాయింట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్కార్ట్, తదితర ప్రాంతాలలో ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సీఐ డి.రమేష్ మాట్లాడుతూ... మధిర పరిధిలో గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేసినా, అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీల్లో ఖమ్మం నుంచి వచ్చిన స్పెషల్ నార్కోటిక్ డాగ్ ' పింకీ', డాగ్ హ్యాండ్లర్ రవి బృందంతో పాటు, మధిర టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, జూలై - 23:లోకల్ గైడ్ :రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.వేగంగా నీటి తరలింపుభద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ (చీఫ్రా) మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు.క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలన?గురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు.నీటి ఎద్దడికి తావులేకుండా జాగ్రత్తలు ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు ఊరట ఎల్ నినో ముప్పు పొంచి ఉన్న వేళ, సాగర్ మెయిన్ బ్రాంచ్ ద్వారా గోదావరి జలాలు వైరా చెరువుకు చేరుతుండటంతో ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట లభించినట్లయింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్, జగిత్యాల బ్లాక్ స్పాట్ల నివారణకు రూ.1,023 కోట్ల కేటాయింపు

లోక్‌సభలో ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 23 : తెలంగాణలో జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. లోక్‌సభలో తాను అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బ్లాక్ స్పాట్ల నివారణ చర్యలు, నిధుల కేటాయింపుల వివరాలు వెల్లడయ్యాయని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలో మొత్తం 1,513 ప్రమాదకర బ్లాక్ స్పాట్లు గుర్తించగా, వాటిలో 1,308 ప్రాంతాల్లో శాశ్వత నివారణ చర్యలు పూర్తయ్యాయి. మిగిలిన 205 బ్లాక్ స్పాట్లలో పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించినట్లు ఎంపీ తెలిపారు.నిజామాబాద్ కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నిజామాబాద్ జిల్లాలో గుర్తించిన 78 బ్లాక్ స్పాట్లలో 75 ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయని, మరో 3 ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే జగిత్యాల జిల్లాలో 107 బ్లాక్ స్పాట్లలో 99 ప్రాంతాల్లో పనులు పూర్తి కాగా, 8 ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి. ఇది నిజామాబాద్ పార్లమెంట్ ప్రజల భద్రతకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.జాతీయ రహదారులు -44, -61, -63 ల పై అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు కేంద్రం సరిపడు నిధులు కేటాయిస్తుందని అన్నారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల పరిధిలోని ఎన్ హెచ్ -44, ఎన్ హెచ్ -61, ఎన్ హెచ్ -63 జాతీయ రహదారులపై వంతెనలు, బైపాస్‌లు, రోడ్డు భద్రతా చర్యలతో కూడిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.రూ.1,023 కోట్లతో రోడ్డు భద్రతా ప్రాజెక్టులునిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో జాతీయ రహదారుల అభివృద్ధి, బ్లాక్ స్పాట్ల నివారణ, వంతెనలు, బైపాస్‌లు, ఇతర రోడ్డు భద్రతా మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ.1,023 కోట్లు కేటాయించినట్లు ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. ప్రజలకు సురక్షితమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## హుస్నాబాద్‌లో ఎల్ నినోపై మూడు జిల్లాల కలెక్టర్లతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం

రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి,తాగునీరు,పశు గ్రాసంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి:మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట, జూలై 22( లోకల్ గైడ్):గురువారం హుస్నాబాద్ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఎల్ నినో ప్రభావం ప్రత్యామ్నాయ చర్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఎల్ నినో ప్రభావంతో సంభవించే వర్షాభావ పరిస్థితులను




సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. వచ్చే జూన్ వరకు సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. తాగునీరు, పశుగ్రాసం, భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, కందులు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను రైతులతో వేయించాలని వ్యవసాయ శాఖకు సూచించారు.వీబీజీ-రామ్‌జీ, తెలంగాణ జలసిరి పథకాల కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ప్రతి ఇంటితో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎల్ఎండీ నుంచి నియోజకవర్గానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, భూగర్భ జలాల స్థాయిపై వారానికోసారి నివేదికలు సమర్పించాలని సూచించారు.పాడిపశువుల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ అర్హులైన రైతులకు పాడి యూనిట్లు అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ లక్ష్యంగా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్ నినోను జాతీయ విపత్తుగా గుర్తించే దిశగా ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కళాశాల, కరీంనగర్-హుస్నాబాద్ ఫోర్‌లైన్ రహదారి, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, అర్బన్ ఫారెస్ట్ పార్క్, గౌరవెల్లి ప్రాజెక్టు తదితర అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ రైతువేదికల ద్వారా పంట మార్పిడిపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఫామ్ పాండ్లు, పశుగ్రాస ఉత్పత్తిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ ధర్మసాగర్, ఎల్ఎండీ నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామాల వారీగా తాగునీటి కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రైతు వేదికల ద్వారా పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు గ్రామస్థాయిలో తాగునీటి సమస్య తలెత్తకుండా సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, రెవెన్యూ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ రష్మీ పెరుమాళ్

బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశాలు




కొమురవెల్లి, జూలై 23 (లోకల్ గైడ్): సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ గురువారం కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేస్ డైరీలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో సమావేశమైన సీపీ వారి పనితీరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారికి త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశించారు.ఈ తనిఖీలో సీఐ రమేష్, ఎస్ఐ మహేష్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఘన నివాళి



లోకల్ గైడ్ : ఖమ్మంస్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, "దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను అర్పించారు. చంద్రశేఖర్ ఆజాద్ ధైర్యసాహసాలు, బాలగంగాధర్ తిలక్ దేశభక్తి భావాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. విద్యార్థులు వారి ఆదర్శాలను జీవితంలో ఆచరిస్తూ క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలి" అని అన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ వి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "స్వేచ్ఛను సాధించడానికి మహనీయులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువరాదు. వారి జీవిత చరిత్రలను చదివి, వారు చూపిన మార్గంలో నడవడం ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి. దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా,సిఆర్ఓ, కార్యదర్శ మురళీకృష్ణ,క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయిని -ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని-విద్యార్థులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేడు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ పిలుపు



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 23 దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం (జూలై 24) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థ లు బంద్ నిర్వహిస్తున్నట్లు ఎన్ ఎస్ యూ ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ తెలిపారు. ఈ బంద్ కు పలు విద్యార్థి, వామపక్ష విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయ ని చెప్పారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న పోరాటానికి సంఘీభావంగా తెలంగాణలోని విద్యార్థులు, అధ్యాపకులు ఈ బంద్ ను విజయవంతం చే...

# 'క్యాచ్ రైన్'పై ప్రజల్లో అవగాహన పెంపు -- ప్రతి ఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతల ఏర్పాటు చేయాలని పిలుపు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్గొండ: వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షించి, భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన క్యాచ్ ది రైన్ -- వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్" కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి."వర్షం ఎక్కడ పడితే అక్కడే, ఎప్పుడు పడితే అప్పుడే ఒడిసిపట్టాలి" అనే సందేశంతో పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటిని డ్రైన్ ద్వారా వృథాగా వెళ్లనీయకుండా, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి ఇంకుడు గుంతలు,ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని ప్రజలకు వివరించారు. వర్షపు నీటిని రీచార్జ్ చేయడం, నిల్వ చేయడం, అవసరానికి అనుగుణంగా పునర్వినియోగం చేసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళా పొదుపు సంఘ సభ్యులు, ప్రజలు, ఇంటి యజమానులు ప్రతి ఇంటిలో స్థలాన్ని బట్టి వర్షపు నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే మెప్మా రిసోర్స్ పర్సన్స్ తమ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించి, ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రోత్సహించాలని కోరారు. గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు 7వ డివిజన్ చైతన్య నగర్, 20వ డివిజన్ పెద్దబండ, 40వ డివిజన్ సావర్కర్ నగర్ ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో వర్షపు నీటి సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు, భూగర్భ జలాల పరిరక్షణ అవసరం, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, మహిళా పొదుపు సంఘ సభ్యులు పాల్గొని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో కూడా నగరంలోని అన్ని డివిజన్లలో ఇదే తరహా అవగాహన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం.. సమస్యల పరిష్కారానికి కృషి: చైర్మన్ పత్య నాయక్



లోకల్ గైడ్ఆమనగల్, జూలై 23:ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని కమలానగర్ ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ గురువారం సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్ అనూష శ్రీశైలంతో కలిసి పాఠశాల ఆవరణను పరిశీలించి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీరు, ఇతర అవసరాలపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ అంజనేయులు, కౌన్సిలర్ మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామకంలో అక్రమాలు

- అర్హత లేని వారికి ఉద్యోగలిచ్చారు....

--- విచారణ జరిపి న్యాయం చేయాలి-- దగ్గుబాటి సామ్రాజ్యం




ఖమ్మం, జూలై 23 :లోకల్ గైడ్ :చింతకాని మండలం వందనం గ్రామంలో జరిగిన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆ గ్రామానికి చెందినాఫ్ దగ్గుబాటి సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలు ఉన్నప్పటికీ తనను పక్కనపెట్టి, అర్హత లేని, తక్కువ అర్హతలు కలిగిన ఇతర వ్యక్తులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆమె ఆరోపించారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సామ్రాజ్యం మాట్లాడుతూ ఉద్యోగాల ఎంపిక విషయంలో గ్రామ అధికార పార్టీ నాయకులు, సంబంధిత ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వ్యవహరించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ పేరుతో అభ్యర్థులను రోజుల తరబడి కాలయాపన చేయించి, చివరకు నిబంధనలకు అనుగుణంగా ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం ఒక నిమిషం పాటు ఇంటర్వ్యూ నిర్వహించి, అభ్యర్థుల అర్హతలు, విద్యార్హతలు, అనుభవాన్ని సరిగా పరిశీలించకుండా ఉద్యోగాలకు ఎలా ఎంపిక చేశారని ఆమె ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ కనీస అర్హతగా ఉన్నప్పటికీ, డిగ్రీ వంటి ఎక్కువ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులను పక్కనపెట్టి, స్థానిక నాయకులకు నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ నియామకాల విషయంలో డబ్బులు చేతులు మారినట్లు తమకు అనుమానంగా ఉందన్నారు. ఉద్యోగాల నియామకానికి సంబంధించిన దరఖాస్తులు, అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూ ప్రక్రియ, ఎంపిక జాబితా, అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన విచారణ జరపాలి. నాకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలి. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా మళ్లీ పరిశీలించాలి" అంటూ డిమాండ్ చేశారు.

# రీ సర్వే విషయంలో గ్రామ ప్రజలకు ఈ గ్రామ సభలో వివరించడం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 (లోకల్ గైడ్ తెలంగాణ)ఎలిగేడు మండలం లోని బుర్హన్మియాపేట్ గ్రామం నందు రీ సర్వే గురించి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగినది. గ్రామ సరిహద్దు, గ్రామ కంఠం,గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములు పట్టా భూముల రీ సర్వే విషయంలో



గ్రామ ప్రజలకు ఈ గ్రామ సభలో వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలోముఖ్య అతిధిగా రెవెన్యూ డివిజనల్ అధికారి, బి.గంగయ్య, పెద్దపల్లి డి. తను, తహసీల్దార్ బి.యాకన్న, మండల గిర్దావర్ వి.చంద్రశేఖర్, జీపీవో సిహెచ్. స్వామి,మండల సర్వేయర్ అన్న, చైర్మన్ రజినీకాంత్, గ్రామపంచాయితీ కార్యదర్శి మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ ప్రజారోగ్య సేవలను మెరుగుపర్చాలి: డీఎంహెచ్‌వో

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: డీఎంహెచ్‌వో



సిద్దిపేట, జూలై 23 (లోకల్ గైడ్): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సి.హెచ్. ధనరాజు స్పష్టం చేశారు. గురువారం మిరుదొడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఆసుపత్రిలో అమలవుతున్న ఆరోగ్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, రికార్డులు, ఓపీ సేవలు, ఔషధాల నిల్వలు, రోగుల నమోదు వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. అసంక్రమిత వ్యాధులు, క్యాన్సర్, పక్షవాతం, మంచానికే పరిమితమైన రోగులను అవసరమైనప్పుడు పాలియేటివ్ కేర్ కేంద్రాలకు సకాలంలో రిఫర్ చేసి, తప్పనిసరిగా ఫాలోఅప్ నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ ఎన్‌సీడీ కార్యక్రమం కింద రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను వంద శాతం పూర్తి చేయాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సూపర్వైజరీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, అలాగే కలుషిత నీరు, ఆహారం వల్ల వచ్చే అతిసారం, వాంతులు, ఫుడ్ పాయిజనింగ్ వంటి వ్యాధుల నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దోమల నివారణ, పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ఓపీ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మలేరియా అనుమానితుల రక్త నమూనాలను సకాలంలో పరీక్షలకు పంపించాలని, మాతా--శిశు ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యానికి పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో హెచ్చరించారు.ఈ తనిఖీలో వైద్యాధికారి, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2026 ఆగస్టు 10 న జరిగే "జైల్ భరో "ను జయప్రదం చేద్దాం.

- సిఐటియు - రైతు - వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సదస్సు పిలుపు.




ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నది. ఎందరో పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నారు. నాడు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశ ఆర్థిక, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని జాతీయ పిలుపులో భాగంగా 2026 ఆగస్టు 10న రాష్ట్ర వ్యాప్తంగా "జైల్ భరో" విజయవంతానికై సిఐటియు-రైతు-వ్యవసాయ కార్మిక సంఘాలు కృషి చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారంఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగిన జిల్లా సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సు కు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి అధ్యక్ష వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను దుందుడుకుగా అమలు చేస్తున్నది. అందులో భాగంగానే లేబర్ కోడ్ల అమలుకు ఫైనల్ రూల్స్ను నోటిఫై చేసింది. విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. సులభతర వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసింది. రోజువారి పని దినాన్ని 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధించారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ ను కష్టతరం చేశారు. ఉద్యోగ భద్రతను పాతర వేశారు. 300 మంది లోపు పనిచేసే కంపెనీలో కార్మికులను ఎప్పుడైనా నోటీసు లేకుండా తొలగించేందుకు "హైర్ & ఫైర్" విధానాన్ని తెచ్చారు. వేతనాల కోడ్లో కనీస వేతనాల నిర్ణయంలో మౌలిక విధానానికి మంగళం పాడారు. లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు, కార్మికవర్గం కోల్పోతారు. 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే వరకు పోరాడాలని సదస్సు నిర్ణయించింది.అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్లతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నది. భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహించారు. జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చిన్నపాక లక్ష్మీనారాయణ,దబ్బికార్ మల్లేష్, కందాల ప్రమీల, బండ శ్రీశైలం, దండంపల్లి సత్తయ్య, బొజ్జ చినవెంకులు, గండమల రాములు,దండంపల్లి సరోజ, అవుత రవీందర్, మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయ్యన్న, ఏర్పుల యాదయ్య, కంబాలపల్లి ఆనంద్, పరశురాములు, కంచర్ల ఉర్మిళ, నలపరాజు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోరిక మేరకు ముప్పిరితోటకు బస్సు ప్రభుత్వ విప్ విజయరమణారావు.




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 (లోకల్ గైడ్ తెలంగాణ)ఓదెన్నిపల్లి ఎల్ల క్రితం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముప్పిరితోట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు.ముప్పిరి తోటలో డిపో మేనేజర్ కవిత తో కలిసి విప్ విజయ రమణారావు గోదావరిఖని నుండి ముప్పిరితోట మీదుగా గర్రెపల్లి వరకు నడిచే ఆర్టీసీ బస్సును



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు వచ్చినప్పటికీ పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ప్రయత్నించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మెప్పించడం వల్లే 2024 డిసెంబర్ లో పెద్దపల్లి లో నిర్వహించిన బహిరంగ సభలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రకటన చేశారని చెప్పారు. రానున్న రెండు మాసాల్లో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో పెద్దపల్లిలో బస్సు డిపోను ప్రారంభం చేసుకొని నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలుకల్పిస్తామన్నారు. మాటతప్పే అలవాటు లేదని, ప్రజల అవసరాలను గుర్తించి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. రూ. 12కోట్ల నిధులతో ఈ గ్రామం మీదుగా నిర్మాణం చేపడుతున్న డబుల్ రోడ్డు పనులను రెండు మాసాల్లో పూర్తి చేయిస్తామన్నారు. గ్రామాల్లో ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు, ఆరు మాసాల్లో రాష్ట్రంలో మూడు లక్షల పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ మారం రాయమల్లు, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, నాయకులు రామిడి[illegible]రాజేశ్వర్ రెడ్డి,సంతోష్ రావు, వెంకటేశ్వర రావు, దేవరాజు, లాలయ్య,పలు గ్రామాల సర్పంచులు, మహిళలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ... ప్రాంతీయ పి.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, జూలై 23:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు జూలై 27న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని కొణిజెర్ల మండల కేంద్రం శ్రీ వైష్ణవి పుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పి.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించే బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పి.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు 'వైద్యరత్న నేషనల్ అవార్డు--2026'



దుబ్బాక, జూలై 23 ( లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు ప్రతిష్ఠాత్మక 'వైద్యరత్న నేషనల్ అవార్డు--2026' లభించింది. వైద్య రంగంలో విశిష్ట సేవలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చూపిన అంకితభావాన్ని గుర్తిస్తూ బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) ఈ జాతీయ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.హైదరాబాద్‌లో జరిగిన అవార్డు సెలెక్షన్ కమిటీ సమావేశంలో నేషనల్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమన్న విష్ణు, సిద్దిపేట జిల్లా సెలెక్షన్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్, కుంబాల రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ హేమరాజ్ సింగ్ పేరును ఖరారు చేశారు. అనంతరం అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ సమాజ సేవ, వైద్య సేవలు, విద్య, సాహిత్యం, ప్రజా సంక్షేమం వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రతి ఏడాది జాతీయ అవార్డులు ప్రదానం చేస్తున్నామని తెలిపారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న వ్యక్తులను ప్రోత్సహించడమే అకాడమీ లక్ష్యమన్నారు.ఈ నెల జూలై 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 19వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు 'వైద్యరత్న నేషనల్ అవార్డు--2026'ను ప్రదానం చేయనున్నారు. ఈ సదస్సుకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.డాక్టర్ హేమరాజ్ సింగ్ దుబ్బాక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆసుపత్రిలో వైద్య సేవల విస్తరణ, అత్యవసర వైద్య సేవల బలోపేతం, మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత, రోగులకు సకాలంలో నాణ్యమైన చికిత్స అందించడంలో విశేష కృషి చేస్తున్నారని పలువురు కొనియాడారు. ఈ జాతీయ అవార్డు దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, వైద్య సిబ్బందికి, ప్రాంత ప్రజలకు గర్వకారణమని ప్రజాప్రతినిధులు, వైద్యులు, సామాజికవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

## నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ సమరశంఖం

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం..

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నేతలు



మిడ్జిల్‌జూలై 23( లోకల్ గైడ్ ):నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ పిలుపు మేరకు, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి నీట్ పరీక్షకు సిద్ధమయ్యారని, పేపర్ లీకేజీ కారణంగా వారి భవిష్యత్తు, ఆశలు, ఏళ్ల తరబడి చేసిన కృషి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం, సంబంధిత సంస్థల వైఫల్యమే పేపర్ లీకేజీకి కారణమని ఆరోపించారు. అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే.. వారి సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం పోలీసు బలంతో అణచివేయడం సరికాదన్నారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యతిరేకంగా నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, విద్యార్థులు, యువతపై పోలీసులు అరెస్టులు చేయడం, లాఠీచార్జికి పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు.నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దేశంలోని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని, పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావాలని కోరారు. పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేకమైన కఠిన చట్టాలను అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ యువతకు ఏటా కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం.. మరోవైపు పోటీ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందని నాయకులు విమర్శించారు. ఒక పరీక్ష కోసం సంవత్సరాల పాటు సిద్ధమయ్యే విద్యార్థులకు పేపర్ లీకేజీ ఘటనలు తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 25న చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి ఉత్సవాలు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఆహ్వానం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ఈ నెల 25వ తేదీన చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తొలి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.అలాగే ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని , భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కల్లూరు పోలీస్ స్టేషన్ ఖమ్మం...

లోకల్ గైడ్. కల్లూరు.గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు అరెస్ట్,రూ.11.55 లక్షల విలువైన 23.100 కేజీల గంజాయి స్వాధీనంకల్లూరు పట్టణ శివారులో అక్రమంగా గంజాయి విక్రయాలు జరుపుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను కల్లూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుండి రూ. 11, 55,000/- విలువైన 23.100 కేజీల ఎండు గంజాయి, ఒక ఆటో రిక్షా, రెండు ద్విచక్ర వాహనాలు, 5 మొబైల్ ఫోన్లు, ఐదు వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసీపీ వసుంధరా యాదవ్ తెలిపారు.

**సంఘటన వివరాలు:**

పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై హరిత తమ సిబ్బంది తో కలిసి కల్లూరు పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. కల్లూరు శివారు కాళ్లేశ్వర శివాలయం ఖాళీ ప్రాంగణంలో ఆటో, బైక్‌పై కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని, పోలీసు వాహనాన్ని చూసి వారు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీస్ సిబ్బంది వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనాలు వదిలేసి పారిపోయారన్నారు.పట్టుబడిన వారి ఆటోలో తనిఖీ చేయగా 12 ప్యాకెట్లలో ఎండు గంజాయి లభ్యమైందని,వెంటనే కల్లూరు తహశీల్దార్ వారి ద్వారా శ్రీరాం నరసింహారావు, రామకృష్ణ లను పిలిపించి, చట్టబద్ధంగా పంచనామా నిర్వహించి గంజాయిని, వాహనాలను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు:**

-1) మహమ్మద్ అన్వర్ (33) వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: మంచికంటినగర్, పాల్వంచ.-2) షేక్ ముజాహిద్ పాషా (30) ఆటో డ్రైవర్, నివాసం: పుల్లయ్యబంజర రోడ్డు, కల్లూరు. -3) మహమ్మద్ వజీర్ ఖాన్ (55) కార్ డ్రైవర్, నివాసం: మంచికంటినగర్, పాల్వంచ. -4) దేవరం రాకేష్ ఏ రాణీ (28) ప్రైవేట్ ఉద్యోగం, = యూసుఫ్‌గూడ, హైదరాబాద్. (-5) మహమ్మద్ ఆదిల్ (24) వృత్తి: బట్టల వ్యాపారం, నివాసం: భోయిగూడ, సికింద్రాబాద్.(ఈ కేసులో పరారీలో ఉన్నవారు:-6 రాజు, -7 కార్తీక్ (ఒరిస్సా మల్కనగిరి)

**నేర నేపథ్యం మరియు విచారణ ముఖ్యాంశాలు:**



-1 మహమ్మద్ అన్వర్ గతంలో ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లా ఎంవీ-72 గ్రామానికి చెందిన రాజు, కార్తీక్ ల వద్ద కేజీ రూ. 3,000/- చొప్పున గంజాయి కొనుగోలు చేసి పాల్వంచ, కొత్తగూడెంలో విక్రయించేవాడు. గతంలో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత, హైదరాబాద్‌కు చెందిన ఆ-4 రాకేష్ కు కేజీ రూ. 12,000/- చొప్పున హోల్‌సేల్‌గా విక్రయించడం ప్రారంభించాడు. పోలీసు నిఘా పెరగడంతో తన బావ అయిన ఆ-2 ముజాహిద్ పాషా, బాబాయి ఆ-3 వజీర్ ఖాన్ లను ఈ వ్యాపారంలో భాగస్వాములుగా చేర్చుకున్నాడు. ఒరిస్సా నుండి ఆటోలో తెచ్చిన గంజాయిని కల్లూరులోని ముజాహిద్ పాషా ఇంట్లో నిల్వ చేసి, హైదరాబాద్ నుండి వచ్చిన రాకేష్ (ఆ-4) మరియు అతని స్నేహితుడు ఆదిల్ (ఆ-5) లకు విక్రయించేందుకు కల్లూరు శివాలయం వద్ద పంపిణీ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

ఎండు గంజాయి: 23.100 కిలోగ్రాములు (12 ప్యాకెట్లు) -- - మార్కెట్ విలువ రూ. 11, 55,000/-. వాహనాలు: బజాజ్ డీజిల్ ఆటో (టీఎస్-28-ఎ-9175) మరియు 2 ద్విచక్ర వాహనాలు (హోండా షైన్ హోండా -160). ఫోన్లు ఇ నగదు: 5 స్మార్ట్‌ఫోన్లు/కీప్యాడ్ ఫోన్లు మరియు రూ. 5,000/- నగదు. తదుపరి పెద్దమొత్తంలో అక్రమ గంజాయి రవాణా, అమ్మకం, కలిగి ఉన్నటువంటి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపిన శ్రీ ముత్తులింగయ్య గారు, జ× సత్తుపల్లి రూరల్, శ్రీమతి జ. హరిత గారు, ఎ× కల్లూరు, ఎజ నరసింహారావు, కానిస్టేబుల్లు అయిన రంగారావు, రఫీ, విజయకాంత్, డ్రైవర్ ఆ. ప్రసాద్ లను ఆ గారు అభినందించారు. తదుపరి గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, నిల్వ లేదా వినియోగం చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని మరియు వారికి తగిన పారితోషికం అందించబడుతుందని తెలిపారు.

## జూబ్లీ హిల్స్‌తమ చిన్న కుమారుడు ఆర్య జన్మదినం సందర్భంగా



జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత, దేవనపల్లి అనిల్ దంపతులు, ఇతర కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి కవిత దంపతులు, వారి కుమారుడు ఆర్యతో ప్రత్యేక పూజలు చేయించారుఆలయ చైర్మన్ పి. విష్ణు వర్ధన్ రెడ్డి కవిత దంపతులను సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు

## తిప్పర్తి మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఇరుగు రవికుమార్ కి ఘన సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తిప్పర్తి పోలీస్ స్టేషన్కు నూతనంగా ఎస్సైగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన ఇరుగు రవి కుమార్ ను ,మండల అధ్యక్షులు పూదరి నవీన్ మాదిగ మండల ఉపాధ్యక్షులు, దారమల్ల సాయి కుమార్ మాదిగ ప్రధాన కార్యదర్శి బ్రహ్మం మాదిగ లు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రజలకు న్యాయబద్ధమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, తిప్పర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ఎమ్మార్పీఎస్ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

## ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోండి వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



వైరా జూలై 23:లోకల్ గైడ్ :గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు, మధిర రోడ్ లో "జల్ సంచయ్ జన్ భాగిధారి" (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ మేడారం రామచంద్ర రావు, మున్సిపల్ మేనేజర్ సుధీర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి. వెంకట్రావు, మెప్మా ఆర్.పి. ఫాతిమా, వార్డు ప్రజలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి.వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.ఈసందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువత అందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథాను నివారించాలని, భూగర్భజలాలను పెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతిఇంటిలో వర్షపు నీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుతుంది, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుకుని మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడవచ్చు.నీటి ప్రతి బొట్టు అమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడమైనది.ఈ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి వైరా మున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని నీటిసంరక్షణ చేపట్టుటకు ముందుకు రావలసిందిగా మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తిచేస్తున్నారు. నీటిని ఆదా చేద్దాం భవితరాలకు భద్రతకల్పిద్దాం.మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ వైర్ పర్సన్ పురపాలక సంఘం

## రోడ్ ప్రమాదం లో మరణించిన టిఆర్ఎస్ నాయకులు కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వాజేడు బి ఆర్ ఎస్ నాయకులు..



వాజేడు లోకల్ గైడ్ :- ఇటీవల కాలం లో రోడ్ ప్రమాదం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వాసం కృష్ణయ్య మరణించడం కుటుంబానికి అలగే పార్టీకి తీరని లోటని వాజేడు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి వాపోయారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన వాసం కృష్ణయ్య మరణం పట్ల వారి కుటుంబాన్ని కలిసి పార్టీ తరఫున వారికి సంతాపాన్ని తెలియజేశారు, కుటుంబానికి మనోధైర్యం నింపుతూ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని మీ ప్రతి కష్టంలోనూ పార్టీ మీకు అండగా ఉంటుందని కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు.అనంతరం వారికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మడిగ తిరుపతి యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గొంది రమణ రావు, మాజీ కోప్షన్ సభ్యులు షేక్ నిజాముద్దీన్ ,ఎస్సీ సెల్ నాయకులు చెన్నం సాంబశివరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెనుమల్ల. వెంకటరెడ్డి, యూత్ నాయకులు గొరబోయిన శ్రీకాంత్ ,భువనగిరి సాయి, వేములవాడ వేణు, గాజం మహేష్, చెదలపల్లి శ్రీకాంత్, పోలిశెట్టి రాజబాబు, బొడ్డు లక్ష్మణ్ ,సెగ్గెంప్రకాశ్ ,బుజ్జి బాబు రాజు మరియు దేవులపల్లి హరిబాబు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## గంజాయి, మత్తు పదార్థాలపై డాగ్ స్క్వాడ్‌తో మధిరలో ముమ్మర తనిఖీలు

గంజాయి అక్రమ ?రవాణా. విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు టౌన్ సీఐ డి.రమేష్



మధిర:లోకల్ గైడ్ :మధిర పట్టణంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ శ్రీ సారంగపాణి ఆధ్వర్యంలో మధిర టౌన్ సీఐ డి.రమేష్, ఎస్ఐలు కిషోర్ కుమార్, నవిత, మరియు మధిర టౌన్ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, స్థానిక హోటళ్లు, పాఠశాలల, కళాశాలల ఆవరణలో ఉన్నటువంటి పాన్ షాప్ లో చాయ్ కొట్లు, కొరియర్ సర్వీస్ స్టాక్ పాయింట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్కార్ట్, తదితర ప్రాంతాలలో ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సీఐ డి.రమేష్ మాట్లాడుతూ... మధిర పరిధిలో గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేసినా, అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీల్లో ఖమ్మం నుంచి వచ్చిన స్పెషల్ నార్కోటిక్ డాగ్ ' పింకీ', డాగ్ హ్యాండ్లర్ రవి బృందంతో పాటు, మధిర టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల కోసం ప్రత్యేక పూజలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) జులై 23జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు వర్షాకాలం మొదలై 2 నెలలు అవుతున్నా మిరప, పత్తి పంటలకు వర్షం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.దీంతో గ్రామంలోని పూర్వపు ఆచారం ప్రకారం రైతు సంఘం ఆధ్వర్యంలో శాలి పైల్వాన్ దేవుడిని తోలుకొని వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. "శాలి పైల్వాన్ తాతను భక్తితో ప్రార్థిస్తే వర్షం కురుస్తుంది" అనేది గ్రామస్థుల నమ్మకం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. హుస్సేన్, మాజీ ఎంపీటీసీ రోషన్న, మాజీ సర్పంచ్ కాంతారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీర్, ఉప సర్పంచ్ బుచ్చన్న, రైతులు, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మేళ తాళాలతో దేవుడిని ఊరేగింపుగా తీసుకొచ్చి, గ్రామంలో మంచి వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖంగా ఉండాలని మొక్కులు చెల్లించారు.

# జోగులాంబ గద్వాల్ పోలీస్

### జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ పురోగతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ

బాలల భవిష్యత్తే లక్ష్యం... ఆపరేషన్ ముస్కాన్--12కు జిల్లాలో వేగం

జూలై 22 నాటికి 85 మంది చిన్నారుల రక్షణ -- 24 కేసుల నమోదు

బాల కార్మికులను పనిలో పెట్టుకునేవారిపై కఠిన చర్యలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) జులై 23జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమం పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్. సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రత్యేక పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాలతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు.18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తించిన బాలబాలికలను షెల్టర్ హోమ్‌లకు తరలిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని, 14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తామని తెలిపారు. బాలల భవిష్యత్తు పరిరక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్--12 లో 2026 జూలై 22 నాటికి జిల్లాలో పురోగతి: మొత్తం రక్షించిన చిన్నారులు -- 85 మంది (బాలురు 81, బాలికలు 4), రాష్ట్రానికి చెందిన పిల్లలు -- 67 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు -- 18 మంది, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు -- 24. ఈ గణాంకాలు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతూ గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డీసీఆర్‌బీ సీఐ టాటా బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు, డీడబ్ల్యూఓ శాఖ అధికారి సునంద, డీసీపీఓ శాఖ నుంచి నరసింహనాయుడు, ఆర్డీఓ కార్యాలయం నుంచి డి.టి. విమోచన, డీఈఓ కార్యాలయం నుంచి జీసీడీఓ కర్రెప్ప, డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జి. రాజు, డీఎల్ఓ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098 కోఆర్డినేటర్ శివలీల, ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్సైలు ఆర్. శేఖర్, సురేష్, డీసీఆర్‌బీ ఎస్సై సుకూర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చిన తిలక్



నారాయణపేట జూలై 23:దేశ స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు బాలగంగాధర్ తిలక్ అని వక్తలు పేర్కొన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని వీరసావర్కర్ చౌరస్తాలో వి ఎచ్ పి,భజరంగ్ దల్ ఆధ్వర్యంలో గంగాధర్ తిలక్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ ఆయన శైలిలో దేశ ప్రజలను ఐక్యం చేసేందుకు గణేష్ ఉత్సవాలు ప్రారంభించారని తెలిపారు.ఐక్యతతో బ్రిటిష్ వారి పై పోరాటం చేసే స్ఫూర్తిని కలిగించారని అదే స్ఫూర్తితో స్వతంత్రం కోసం పోరాటం సాగించారని అన్నారు.ఆయన స్ఫూర్తి అందరికి ప్రేరణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి,భజరంగ్ దల్,బిజెపి నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట జూలై 23:ఎల్ నినో వాతావరణ పరిస్థితులలో రైతులు వ్యవసాయ ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగా హన కలిగి ఉండాలని ఆమేరకు పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా తయారు చేయబడ్డ ఎల్ నినో నేపథ్యంలో పంటల ప్రణాళికలు పుస్తకాన్నీ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల పంపిణీలో అసమానతలు ఏర్పడే అవకాశం ఉందనీ. ఈ పరిస్థితుల్లో ప్రతి రైతు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టడం అవసరం అన్నారు.

## రైతులకు సూచనలు:

వాతావరణ శాఖ విడుదల చేసే అంచనాలను ఎప్పటికప్పుడు గమనించి వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఆలస్యంగా వర్షాలు వచ్చినట్లయితే తక్కువ కాలవ్యవధి గల మరియు కరువు తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ కి రైతులు తెలియచేయడం జరిగింది. వారి సమస్యలు విని, సమస్యలు పరిష్కరిస్తాం అని రైతులకు తెలియచేయడం జరిగింది.రైతు శాస్త్రవేత్త డాక్టర్ సత్య నారాయణ మాట్లాడుతూ వివిధ పంటలలో సస్య రక్షణ చర్యల గురించి, అలాగే ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు చెప్పల్సిన చర్యల గురించి, నానో యూరియా నానో డి ఏ పి వాడకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, , జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, శాస్త్రవేత్తలు ,గ్రోమోర్ అధికారి ఇతర అధికారులు, రైతులు మరియు గ్రోమోర్ కంపెనీ వారు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత




నారాయణపేట జూలై 23:ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలోనారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజే శారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

# బిజెపి రాష్ట్ర చీఫ్ అరెస్టును ఖండించిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నారాయణపేట జూలై 23:కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోడీ గారి నివాసం వద్ద జరుగుతున్న అరాచకాన్ని ఖండిస్తూ, రాష్ట్రంలో శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య అని, ఒకవైపు ఢిల్లీలో ప్రజాస్వామ్యం ముసుగులో విధ్వంసాలు సృష్టిస్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి దుయ్యబట్టారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

# పట్టాలు ఇచ్చారు... భూములు ఇవ్వలేదు..

## వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి ఆంజనేయులు




నారాయణ పేట జులై 23: కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూరు గ్రామంలో 2005 సంవత్సరంలో ప్రభుత్వ పట్టా పొందిన దళితులకు,బీసీలకు సాగు చేసుకోవడానికి భూములు చూయించాలని కోరుతూ గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృష్ణ తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుంజనూర్ ఆంజనేయులు,గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలేని పేదలను గుర్తించి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ భూములు చూయించడం మాత్రం ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు, గ్రామశివారులోగల సర్వే నెంబరు 348,374,342, 412 402 419సర్వే నెంబర్లు దాదాపు 50 మంది రైతులకు గాను భూమిలేని పేదలను గుర్తించి ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చింది, కొత్తపాసుపుస్తకాలు కూడా వచ్చాయి,దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్న పేదలకు భూములు చూపించాలని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్న భూమి చూపించడం లేదని వారు ఆవేదన వ్యక్తము చేశారు, ఇప్పటికైనప్రభుత్వం రెవెన్యూ అధికారులు భూములు కొలత చేసి హద్దులు చూయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీశైలం కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భరత్,రైతుసంఘం నాయకులు వాకిటి వెంకటయ్య,దేవప్ప, రైతులు గిర్నీ శంక్రప్ప,గిర్నీ శివప్ప,రవి,సంజీవ్,బెబ్బిలి రామప్ప,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి

డీఎస్పీ లింగయ్య




నారాయణ పేట జులై 23: పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా విధులు నిర్వహిస్తూ, బాధితులకు సత్వర, పారదర్శక సేవలు అందించాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మాగనూర్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ నల్లపు లింగయ్య తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్‌లాల్, మాగనూర్ ఎస్సై అశోక్ బాబు పూల మొక్కను అందజేసి డీఎస్పీకి స్వాగతం పలికారు.ఈ తనిఖీలో భాగంగా డీఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ రికార్డులు, జనరల్ డైరీ, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతి, సీజ్ ప్రాపర్టీ, ఆయుధాల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ, ప్రజల ఫిర్యాదుల ను వేగంగా స్వీకరించి, చట్టబద్ధంగా,పారదర్శకంగా పరిష్కరించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని అన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రణ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా కఠినంగావ్యవహరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక విధానాలను అమలు చేస్తూ, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ యూనిఫామ్‌ను నిబంధనలకు అనుగుణంగా ధరించి, నీట్ టర్నౌట్, క్రమశిక్షణ, సమయపాలనను పాటించాలని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సిబ్బందికి విధి నిర్వహణలో లేదా వ్యక్తిగతంగా ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో మక్తల్ సీఐ రామ్‌లాల్, మాగనూర్ ఎస్సై అశోక్ బాబు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. సిపిఐ ఎం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నీట్ పేపర్ లీకేజీ పై ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ఖండిస్తున్నామని దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద సిపిఐ ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ విషయంలో చలో పార్లమెంటు సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 152 పేపర్లు లీకైతే ఇందులో ఒక్కరికి కూడా శిక్ష వేయలేదని విమర్శించారు.ప్రపంచంలోనే మేటిగా ఉన్న విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ విషయంపై నిష్పక్షికంగా ఈ లీకేజీకి కారణమైన వారిని గుర్తించాలని,దీనికి బాధ్యుడైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవాలని డిమాండ్తో దేశ నడిబొడ్డున విద్యార్థులు ఆందోళన నిర్వహించగా పోలీసులు విద్యార్థులపై టీఆర్ గ్యాస్ లు ప్రయోగించి, కర్రలతో విపరీతంగా ఆడపిల్లలని చూడకుండా, తలలు పగల గొట్టి రక్తాన్ని కళ్ళ చూస్తారా ఈ దేశం లో ప్రజాస్వామ్యం కొనసాగుతున్నదా, రాచరికపు పాలన నడుస్తున్నదా అని అన్నారు. మోడీ చిన్న ట్రంప్ అయినట్లు కనపడతు ఉన్నది, ట్రంప్ ప్రపంచంలోని దేశాలన్ని నా ఆధీనంలోనే ఉండాలని ఏదైతే ప్రయత్నం చేస్తున్నాడో మోడీ కూడా మనుషుల మధ్య మతాల చిచ్చు పెట్టి బాలరాముడిని వాడుకుని భారతదేశాన్ని పదికాలాలపాటు నేనే ఏలాలని కలలుగంటుండని కానీ విద్యార్థులు మేధావులు ఉద్యోగులు పేదలు రైతులు కార్మికులు మహిళలు ప్రతి ఒక్కరూ మోడీ తీసుకొస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాల వలన విసుకు చెంది మోడీకి గోరి కట్టే కాలం త్వరలోనే వస్తుందని తెలిపారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన విద్యార్థులపై లాటిఛార్జి ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థుల జోలికొచ్చిన ఏ ప్రభుత్వము మరల రాలేదని విద్యార్థుల జోలికొస్తే ఖబర్దార్ అన్నారు. విద్యార్థులకు మద్దతుగా పాశ్చాత్య దేశాలలో సైతం ఆందోళనలు చేపడుతున్నారని దీనిని మోడీ గుర్తించాలని వెంటనే నీట్ పేపర్ లీకేజ్ కి కారణమైన మరియు విద్యార్థుల చావుకు కారణమైన, విద్యార్థుల రక్తాన్ని కళ్ళజూసేందుకు కారణమైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి మోడీ తొలగించాలని డిమాండ్ చేశారు.తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కందాల ప్రమీల పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి చిన్నపాక లక్ష్మీనారాయణ వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మహ్మద్ సలీం దండంపల్లి సత్తయ్య కంబాలపల్లి ఆనంద్ బొజ్జ వచ్చిన వెంకులు నాయకులు నలపరాజు సైదులు లింగస్వామి సరోజా దొంగరి వెంకన్న బొల్లు రవీందర్ సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ వ్యవస్థాపకులు ఢ సీఈఓ, ఓపెన్ ప్లాట్స్

విల్లాస్ ( ఓ పి వి) సృష్టికర్త డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి కి ప్రతిష్ఠాత్మకమైన "విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ -- 2026" అవార్డు లభించింది.



కుత్బుల్లాపూర్ జులై 23 (లోకల్ గైడ్ ప్రతినిధి)రియల్ ఎస్టేట్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ వ్యవస్థాపకులు ఢ సీఈఓ, అలాగే ఓపెన్ ప్లాట్స్ ఢ విల్లాస్ ( ఓ పి వి) సృష్టికర్త డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి గారికి ప్రతిష్ఠాత్మకమైన "విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ -- 2026" అవార్డు లభించింది.ఈ అవార్డును జూలై 19, 2026 ఆదివారం, హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో, జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఢ బోనాల ప్రత్యేక అవార్డుల కార్యక్రమంలో అందజేశారు.ఐటీ మరియు రియల్ ఎస్టేట్ రంగాల్లో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి గారు వేలాది మంది కుటుంబాలు, పెట్టుబడిదారులు సరైన ఆస్తుల్లో పెట్టుబడి పెట్టేలా మార్గనిర్దేశం చేశారు.రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, విశ్వసనీయత, సాంకేతికతను అందించాలనే లక్ష్యంతో ఆయన భారతదేశపు తొలి ఏఐ ఆధారిత రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫారమ్ ను రూపొందించారు. ఈ వేదిక కొనుగోలుదారులు, విక్రేతలు, డెవలపర్లు, పెట్టుబడిదారులు మరింత తెలివైన నిర్ణయాలు తీసుకునేలా సహాయపడుతోంది.వ్యాపార విజయాలతో పాటు సామాజిక సేవలోనూ విశేష కృషి చేస్తున్న డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి ఇప్పటికే సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు స్వర్ణ నంది, వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు. తాజాగా వాటి సరసన విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్-- 2026 అవార్డును కూడా అందుకోవడం ఆయన సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచింది.భారత రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత పారదర్శకంగా, సాంకేతికంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దాలనే ఆయన దూరదృష్టికి ఈ అవార్డు మరో మైలురాయిగా నిలిచింది.ఓపెన్ ప్లాట్స్ మరియు విల్లాస్. కాం ప్రాపర్టీని తెలివిగా ఎంచుకోండి... తెలివిగా పెట్టుబడి పెట్టండి... మీ భవిష్యత్తును సురక్షితం చేసుకోండిఅవార్డులు వ్యక్తిని గౌరవిస్తాయి... కానీ సమాజంపై చూపిన ప్రభావమే ఒక నాయకుడిని చిరస్థాయిగా నిలబెడుతుంది. అలాంటి దూరదృష్టి కలిగిన నాయకుడిగా డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు."డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి కి రవీంద్ర భారతి లో జరిగిన సభలో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు. శుభాకాంక్షలు తెలిపారు

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన పాపిశెట్టి రాము

చెన్నారం గ్రామానికి చెందిన సంగెం శ్రీనుకు ఆర్థిక సాయం.. కుటుంబానికి భరోసా



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 23:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సంగెం శ్రీను ఇటీవల వెల్దండ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఏన్నం హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆయనను పరామర్శించారు.బాధితుడి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పడంతో పాటు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ, ప్రమాదంతో నిరాశ చెందవద్దని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. మానవత్వంతో ముందుకు వచ్చి చేసిన ఈ సహాయం స్థానికుల ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, రాకేష్, వెంకట్, కొర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 400 మంది విద్యార్థినులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

## సమాజ సేవే మా కుటుంబ ధ్యేయం: ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 23 తల్లిదండ్రులు లేని, నిరుపేద విద్యార్థినుల విద్యాభివృద్ధికి తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలంలోని ఉప్పల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసిస్తున్న 400 మంది తల్లిదండ్రులు లేని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు ఉచిత యూనిఫాంలను ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులు శ్రీమతి ఉప్పల మంజుల, చిరంజీవి ఉప్పల వేదక్ష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, "డబ్బులు ఇచ్చి చదివించే రాజకీయం కాదు.. చదువుతో జీవితాలు మార్చాలన్నదే నా సంకల్పం. ఒకరికి పది రూపాయలు పంచడం కంటే, పదిమందికి విద్యను అందించడం గొప్ప సేవ. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే నా ధ్యేయం. ఉప్పల పాఠశాల విద్యతో పాటు విలువలు, భవిష్యత్తుకు బాట చూపే వేదికగా నిలుస్తుంది. గత ఇరవై ఏళ్లుగా నిరంతరంగా విద్యాసేవ కొనసాగిస్తున్నాను. ఇది ప్రచారం కోసం చేసే పని కాదు.. మానవసేవే మాధవసేవ అనే భావనతో చేస్తున్న సేవ" అని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల పేద, అనాథ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, దుస్తులు వంటి అన్ని సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, ఉప్పల వెంకటేష్ అభిమానులు, ట్రస్ట్ ప్రతినిధులు, ఆశ్రమ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

కేశంపేట మాజీ జెడ్పిటీసి తండ్రా విశాల శ్రావణ్ రెడ్డి డిమాండ్

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకుల అరెస్టులకు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ ధర్నా

విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన కాంగ్రెస్ నాయకులు



కొత్తూర్ జులై 23 (లోకల్ గైడ్) కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను అణచివేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులు, విద్యార్థులపై లాఠీచార్జ్‌ను నిరసిస్తూ కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్ లు విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అమానుషమని మండిపడ్డారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపించి, ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పారదర్శకమైన పరీక్షా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంతో పాటు విద్యార్థుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఒడిశాలోని పూరీలో కేటీఆర్ సైకత శిల్పం

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు

## పూరీ తీరాన ఏర్పాటు చేసిన చిర్రా రవీందర్ యాదవ్

తెలంగాణ ఫ్యూచర్ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలని వెల్లడి

కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం

మారింది ప్రభుత్వమే.. ప్రజల మనస్సులో స్థానం కాదు

ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో స్పష్టం

పర్యాటకులను ఆకట్టుకున్న కేటీఆర్ సైకత శిల్పం

తమ ఫోన్ లో కేటీఆర్ ఫోటోలను తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపిన టూరిస్టులు

సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. 50వ జన్మదినం సందర్భంగా పూరీ తీరాన ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. శేరిలింగంపల్లికి చెందిన ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంను ఏర్పాటు చేశారు. కేటీఆర్ పై తమకు ఉన్న అభిమానాన్ని చాటారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం అంటూ పేర్కొన్నారు. టూరిస్టులు కేటీఆర్ సైకత శిల్పం చిత్రాన్ని తమ ఫోన్ లల్లో ఫోటోలు తీసుకొని మురిసిపోయారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం కేటీఆర్ అంటూ జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. తెలంగాణలోని కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం కేటీఆర్ అని నిర్వాహకులు పేర్కొన్నారు. మారింది ప్రభుత్వమే.. ప్రజల మనస్సులో స్థానం కాదు, ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో పేర్కొన్నారు. సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని వెల్లడించారు. పార్టీ అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో కేటీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండమైన మెజార్టీని సాధించబోతున్నామని తెలిపారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరమి కొట్టే పరిస్థితులు దగ్గర్లోనే ఉన్నాయని, కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలను ఘనంగా చిర్రా రవీందర్ యాదవ్ నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.

# సాఫ్ట్‌వేర్' పేరుతో రాయితీకి కోత.. ఆర్టీసీ తీరుపై జర్నలిస్టుల ఆవేదన



నారాయణపేట జూలై 23:ప్రజా సమస్యలను వెలుగులోకితీసుకురావడానికి క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించే జర్నలిస్టులకు తెలంగాణ ఆర్టీసీ ప్రయాణ రాయితీ ఆచరణలో భారంగా మారుతోందనిటీయూడబ్ల్యూజే హెచ్--143 జిల్లా అధ్యక్షుడు కలాల్ ఆనంద్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు వారధి నవీన్‌కు మార్, టెంజు జిల్లా అధ్యక్షు డు అవుటి రాజశేఖర్ అన్నారు.జర్నలిస్టులకు కల్పిస్తున్న 1/3 ప్రయాణ రాయితీని అన్ని బస్సు సర్వీసుల్లో సక్రమంగా అమలు చేయాలని -- టికెట్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించా లని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్‌వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిప్యూటీ ఆర్ఎం జగన్, డీఎం రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జర్నలిస్టు పాస్‌పై మూడో వంతు (1/3) ప్రయాణ రాయితీగా పేర్కొంటున్నప్పటికీ.. టికెట్ జారీ సమయంలో ఆ రాయితీ పూర్తిస్థాయిలో వర్తించడం లేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాస్ ఒకటి చెబుతుంటే.. టిమ్ మిషన్ మరో లెక్క చూపుతోందని పేర్కొంటున్నారు. ఫలితంగా వార్తల సేకరణ కోసం నిత్యం బస్సుల్లో ప్రయాణించే విలేకరులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని చెబుతున్నారు.పాస్‌లో రాయితీ.. టికెట్‌లో కోత!జర్నలిస్టులకు అందు బాటులో ఉన్న ప్రయాణ రాయితీ ఉద్దేశం వార్తల సేకరణలో భాగంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే సమ యంలో ప్రయాణ ఖర్చును తగ్గించడం. అయితే క్షేత్రస్థాయిలో ఈ రాయితీ అమలు విషయంలో స్పష్టత లేకపోవడంతో సమస్య తలెత్తుతోందని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టు పాస్‌పై మూడో వంతు (1/3) రాయితీగా పేర్కొన్నప్పటికీ టికెట్ జారీ చేసే టిమ్ మిషన్లలో రాయితీకి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ సెట్టింగులు లేకపోవడం లేదా సాంకేతిక సమస్యల కారణంగా అద నపు చార్జీలు వసూలవు తున్నాయని ఆరోపిస్తున్నా రు. పాస్‌పై కనిపించే రాయితీకి, టికెట్‌లో చెల్లించాల్సిన మొత్తానికి మధ్య వ్యత్యాసం ఏర్పడుతోందని చెబుతు న్నారు.మిషన్' చూపిందే ఫైనల్!రాయితీపై జర్నలిస్టులు కండక్టర్లను ప్రశ్నించినప్పుడు.. టిమ్ మిషన్‌లో సాఫ్ట్‌వేర్ ఎలా ఫీడ్ అయి ఉంటే దాని ప్రకారమే టికెట్ జారీ చేయాల్సి వస్తోందని చెబుతున్నారని నాయకులు అన్నారు. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే అధికారం తమకు లేదని కండక్టర్లు సమాధానం ఇస్తున్నారని తెలిపారు.దీంతో సాంకేతిక సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఎవరిదన్న ప్రశ్న తలెత్తుతోంది. సమస్యపై జర్నలిస్టులు ప్రశ్నిస్తే కండక్టర్లు నిబంధనలు, మిషన్ లెక్కలను చూపు తుండగా రాయితీని పూర్తిగా పొందలేక జర్నలిస్టులు అదనపు మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎక్స్‌ప్రెస్.. ఎలక్ట్రిక్.. అదనపు బాదుడు!

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులకు వార్తల సేకరణ కోసం మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలు, పట్టణాలు, నగరాలకు నిత్యం ప్రయాణం తప్పనిసరి. సమయానికి వార్తలు అందించేందుకు చాలాసార్లు ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ సర్వీసులను ఆశ్రయించాల్సి వస్తుంది.అయితే ఈ సర్వీసుల్లో ప్రయాణ చార్జీలు ఎక్కువగా ఉండటంతో.. రాయితీ సక్రమంగా అమలు కాకపోతే అదనపు భారం మరింత పెరుగుతుంది. ఒక రోజు, రెండు రోజుల సమస్యగా కాకుండా ప్రతిరోజూ ప్రయాణించే జర్నలిస్టులపై నెలవారీగా గణనీయమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొంటున్నారు.

### గ్రామీణ విలేకరులకే ఎక్కువ నష్టం!

జిల్లా కేంద్రాల్లో పనిచేసే వారితో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లోని విలేకరులు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. మండల కేంద్రాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, రైతుల సమస్యలు, ప్రమాదాలు, విద్యా సంస్థలు, ఆస్పత్రులు, ప్రజా సమస్యలపై వార్తల సేకరణ కోసం నిత్యం పర్యటించాల్సి ఉంటుంది.ఒక్కోసారి ఒకే రోజులో రెండు, మూడు ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో బస్సు ప్రయాణాలు పెరుగుతాయి. ఈ నేపథ్యంలో ప్రతిసారి రాయితీ సక్రమంగా అమలు కాకపోతే.. నెలాఖరుకు ప్రయాణ ఖర్చుల భారం మరింత పెరుగుతుందని జర్నలిస్టులు చెబుతున్నారు. పరిమిత ఆదాయంతో పనిచేసే గ్రామీణ విలేకరులకు ఇది ఆర్థిక ఇబ్బందిగా మారుతోందని పేర్కొంటున్నారు.

### కండక్టర్--జర్నలిస్టు మధ్యే వివాదం!

రాయితీ అమలులో సాంకేతిక లోపాలు ఉన్నప్పటికీ.. దాని ప్రభావం మాత్రం క్షేత్రస్థాయిలో కండక్టర్లు, జర్నలిస్టుల మధ్య వివాదాలకు దారితీస్తోందని అంటున్నారు. మిషన్‌లో కనిపించే చార్జీ ప్రకారమే టికెట్ ఇవ్వాల్సి వస్తోందని కండక్టర్లు చెబుతుండగా.. పాస్‌పై ఉన్న రాయితీ ఎందుకు అమలు కావడం లేదని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు.అసలు సమస్య సాఫ్ట్‌వేర్‌లో ఉంటే.. దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఆర్టీసీఉన్నతాధికారులదేనని జర్నలిస్టు సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. కండక్టర్లపై ఒత్తిడి తీసుకురావడం లేదా జర్నలిస్టులతో వాగ్వివాదాలకు దారితీసే పరిస్థితులు కల్పించడం కాకుండా.. సాంకేతిక సమస్యనుపరిష్కరించాలని కోరుతున్నారు.

### అన్ని డిపోల్లో ఒకే విధానం ఉండాలిజర్నలిస్టుల ప్రయాణ

రాయితీ అమలుపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల్లో ఒకే విధమైన విధానం ఉండాల ని డిమాండ్ చేశారు. ఏ బస్సులో ఎంత రాయితీ వర్తిస్తుంది? ఏ రకం పాస్‌కు ఎలాంటి ప్రయోజనం ఉంటుంది? అనే అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు.టికెట్ మిషన్‌లో జర్నలిస్టు పాస్ వివరాలు నమోదు చేసిన వెంటనే వర్తించే రాయితీ, చెల్లించా ల్సిన మొత్తం స్పష్టంగా కనిపించేలా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలని అన్నారు. దీంతో ప్రయాణికుడు, కండక్టర్ ఇద్దరికీ ఎలాంటి గందరగోళం ఉండదని అన్నారు.

### సాఫ్ట్‌వేర్ సరిచేస్తే.. వివాదాలకు చెక్!

జర్నలిస్టులకు వర్తించే ప్రయాణ రాయితీని టిమ్ మిషన్లలో నిబంధనలకు అనుగుణంగా సాంకేతికం గా అమలు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జర్నలిస్టులు తెలిపారు. పాస్ స్కాన్ చేసిన వెంటనే రాయితీ ఆటోమేటిక్‌గా వర్తించే విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని కోరారు. అదేవిధంగా రాయితీపై కండక్టర్లకు ప్రత్యేక శిక్షణ, అవగాహన కల్పించాలని, డిపో స్థాయిలో ఫిర్యాదు లను స్వీకరించి వెంటనే పరిష్కరించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలనీ కోరారు. జర్నలిస్టులకు అమల్లో ఉన్న`మూడో వంతు (1/3) ప్రయాణ రాయితీని నిబంధనల ప్రకారం అన్ని అర్హత కలిగిన బస్సు సర్వీసుల్లో సక్రమంగా అమలు చేయాలని టికెట్ మిషన్లలోని సాఫ్ట్‌వేర్ సమస్యలను వెంటనే పరిష్కరించడంతోపాటు.. జర్నలిస్టుల ప్రయాణ రాయితీపై కండక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. పాస్‌పై ఒక రాయితీ.. టికెట్‌లో మరో చార్జీ అనే పరిస్థితికి ముగింపు పలకాలని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర నాయకులు అనంతరాము, నాయకులు డి.నారాయణ, వినోద్, శ్రీధర్‌రావు, రమేష్‌గౌడ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ముఖంలో మళ్లీ ఆశల వెలుగు

# ఎదురుచూపులకు తెర.. కురిసిన వర్షంతో

# రైతుల్లో కొంత ధైర్యం, వ్యవసాయ పనులకు ఊపు





లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 23:ఎన్నో రోజులుగా ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలకు వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు. ఇటీవల కురిసిన వర్షాలతో పొలాలు తడిసి ముద్దవగా, ఎండిపోతాయనే ఆందోళనలో ఉన్న పంటలకు కొత్త జీవం లభించింది. విత్తనాలు వేసిన తర్వాత వర్షాభావంతో పెట్టుబడి తిరిగి వస్తుందో లేదోనన్న ఆందోళనలో ఉన్న అన్నదాతలకు ఈ వర్షం కొంత ఊరటనిచ్చి, కొత్త ఆశలను నింపింది.వర్షాలు లేక సాగు పనులు నిలిచిపోవడంతో పలు గ్రామాల్లో రైతులు ప్రత్యేక ప్రార్థనలు, వరుణ యాగాలు కూడా నిర్వహించారు. అలాంటి పరిస్థితుల్లో కురిసిన వర్షంతో పొలాల్లో మొక్కలు చిగురించాయి. దుక్కి దున్నడం, నాట్లు వేయడం, కలుపు తీయడం వంటి వ్యవసాయ పనులు మళ్లీ ఊపందుకున్నాయి. రైతులంతా తమ పొలాల బాట పట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ వ్యవసాయ సందడి నెలకొంది.ఇదే తరహాలో మరికొన్ని రోజులు సకాలంలో వర్షాలు కురిస్తే పంటలు సమృద్ధిగా పండటంతో పాటు చెరువులు, కుంటలు, వాగులు, జలాశయాలు నిండి భూగర్భ జలమట్టం పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి అనుకూలిస్తేనే రైతు శ్రమకు తగిన ఫలితం దక్కుతుందని, పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతాయని పేర్కొంటున్నారు.అప్పు చేసి విత్తనం కొనుగోలు చేసి, చెమటోడ్చి పంటను పండించే రైతే సమాజానికి అన్నం పెట్టే అన్నదాత. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది.. గ్రామం బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. అందుకే ఈ వర్షం రైతన్నల్లో కొత్త ధైర్యాన్ని నింపడమే కాకుండా వ్యవసాయ రంగానికి శుభసూచకంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.రైతులు మాట్లాడుతూ, "ఎన్నో రోజుల నిరీక్షణ తర్వాత ప్రకృతి కరుణించింది. ఇకపై కూడా సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండితే ఏడాది శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది" అని ఆనందం వ్యక్తం చేశారు.

### ప్రత్యేక ఆకర్షణీయమైన శీర్షికలు:

వరుణుడి కరుణతో రైతన్నలో మళ్లీ ఆశల చిగురింపువానతో పంటలకు ప్రాణం.. రైతు ముఖంలో చిరునవ్వుఎదురుచూపులకు తెర.. కురిసిన వర్షంతో పొలాల్లో సందడివర్షం కురిసింది.. రైతన్నలో నూతన ఆశలు చిగురించాయిఈ రూపంలో వార్త దినపత్రికల్లో ప్రచురించే శైలికి మరింత దగ్గరగా, ప్రభావవంతంగా ఉంటుంది.

### కమటం రవి (సంకటోని పల్లి) ...



"నేను రైతుని వర్షాధార పంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతును. ఈసారి వానలు ఆలస్యమవడంతో కాలం దాటిపోతుందేమో, పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో రావో అన్న ఆందోళనలో ఉన్నాం. పంటలు వేయలేక ఎన్నో రోజులుగా తీవ్ర నిరాశతో గడిపాం. అయితే ఇప్పుడు కురిసిన వర్షంతో మాలో మళ్లీ ఆశలు చిగురించాయి. వెంటనే పొలాల్లో పనులు ప్రారంభించే పరిస్థితి వచ్చింది. ఈ వర్షం రైతులకు కొంత ఊరటనిచ్చింది. ఇకపై కూడా సకాలంలో మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండితే పెట్టుబడులు తిరిగి వచ్చి, రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని ఆశిస్తున్నాం."

## కాంగ్రెస్ నాయకుల అరెస్టులు, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ధర్నా

ధర్నాలో పాల్గొన్న కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్నగర్ )కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేసే విధంగా వ్యవహరిస్తూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్టు చేయడాన్ని, విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో, మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తల సమక్షంలో కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన నీట్ పేపర్ లీక్ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి ఈ క్రింది డిమాండ్లు చేసింది.కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి.నీట్ పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును రక్షించేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, విద్యార్థుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## జిల్లాలో నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వని రైస్?మిల్లులపై చర్యలు తీసుకుంటాం

అదనపు కలెక్టర్ భుజంగరావు





నిజామాబాద్? జిల్లా ప్రతినిధి (లోకేక్ గైడ్ ), జూలై 23: జిల్లాలో నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వని రైస్?మిల్లుల పై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు)? భుజంగరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం విజిలెన్స్? అండ్? ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు రైస్?మిల్?పై దాడిచేయగా వివరాలు వెల్లడించారు.సిద్ధి రామేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్?లో తనిఖీలుఈ క్రమంలో నగర శివారులోని సిద్ధి రామేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్? ప్రైవేట్? లిమిటెడ్? పై విజిలెన్స్? అధికారులు గురువారం ఆకస్మిక దాడులు చేశారని అదనపు కలెక్టర్? తెలిపారు. సదరు రైస్?మిల్? నిర్వాహకులు 3,15,970.6 క్వింటాళ్ల సీఎంఆర్? ఇవ్వాల్సి ఉండగా.. రైస్?మిల్లులో 1,12,282.40 క్వింటాళ్లు ధాన్యం మాత్రమే ఉందని తెలిపారు. మిగిలిన బియ్యంపై లెక్కలు లేవన్నారు. ఈ సందర్భంగా సదరు రైస్?మిల్? పై నివేదిక ఆధారంగా క్రిమినల్? చర్యలు లేదా రికవరీ కోసం ఆదేశాలు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సింగరేణితో తెలంగాణ ప్రజలది భావోద్వేగ బంధం

ప్రైవేటు పోటీని తట్టుకునేలా ఉత్పత్తి వ్యయం తగ్గించాలి

సత్తుపల్లి ఓసి లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయి



ఖమ్మం/సత్తుపల్లి, జూలై- 23:లోకల్ గైడ్ :పోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణకు ఆత్మలాంటిది.. కార్మికులు, ప్రజలతో 130 ఏళ్ల చరిత్రకలిగిన సింగరేణితో భావోద్వేగ అనుబంధం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు లాభదాయకంగా అందించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గురువారం సత్తుపల్లిలోని సింగరేణి ఒపెన్ కాస్ట్ బొగ్గుగనిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. గనిలో బొగ్గు లభ్యత, పరిమాణం, బొగ్గు క్వాలిటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటుగాఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్ కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జిల్లా కలెక్టర్



దివాకర టీఎస్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడుతూ మైనింగ్ నిర్వహణలో పాటిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యక్షంగా చూడటానికే క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఓవర్ బర్డెన్ అనేది మైనింగ్ లో బయటకు తీసే మట్టి, రాతి వ్యర్థం. బొగ్గు (జశ్మశ్రీ) అనేది సింగరేణికి ప్రధాన రాబడి తెచ్చే అత్యంత విలువైన వనరుగా ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు ఓబి తీసినా, బొగ్గు తీసినా వాల్యూమ్ ప్రకారమే బిల్లులు వస్తాయి కాబట్టి వారి దృష్టిలో రెండూ ఒక్కటే అనిపించవచ్చుని, సింగరేణి యాజమాన్యానికి మాత్రం ఓవర్ బర్డెన్, బొగ్గు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా స్పష్టంగా తెలిసి ఉండాలన్నారు. ఫేస్ వద్ద బ్లాస్టింగ్ జరిపి, లోడింగ్ చేసే సమయంలో బొగ్గులో ఓవర్ బర్డెన్ మట్టి, రాళ్ళు కలవకుండా చూడాలన్నారు. ప్రతీ షావల్ దగ్గర, ప్రతీ లోడింగ్ పాయింట్ దగ్గర మన అధికారులు ఉండి కంటిన్యూయస్ మానిటరింగ్ చేయాలన్నారు. నాణ్యత లేని బొగ్గును రవాణా చేయడం వల్ల అనవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరగడమే కాకుండా, థర్మల్ పవర్ ప్లాంట్లలో ప్రొడక్షన్ తగ్గిపోయి ట్రిప్ అవుతాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన బొగ్గును మాత్రమే జెన్ కోకు ఇతర కస్టమర్లకు సరఫరా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఒకప్పుడు బొగ్గు రంగంలో ఏకఛత్రాధిపత్యం ఉండేదని, ఈ రోజు పరిస్థితి మారిందని అన్నారు. మార్కెట్‌లో ప్రైవేటు సంస్థలు పోటీకి వస్తున్నాయని, విదేశాల నుంచి 'ఇంపోర్టెడ్ కోల్' వస్తోందన్నారు. ఈ కాంపిటీటివ్ మార్కెట్ లో సింగరేణి నిలబడాలంటే అత్యంత నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. అంతేకాక బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడం ముఖ్యమని తెలిపారు. గత పదేళ్ల కాలంలో కొత్త కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల చాలా అవకాశాలను కోల్పోయామని డిప్యూటీ సీఎం అన్నారు. ఒక కోల్ బ్లాక్ వేలంలో దక్కించుకుని, అక్కడ భూసేకరణ, అటవీ అనుమతులు సాధించి మైనింగ్ ప్రారంభించడానికి కనీసం 7 నుంచి 8 ఏళ్ల సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కనీసం 10 ఏళ్ల ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరుగుతుంది? దానికి ఎంత బొగ్గు అవసరం? అనేదానిపై సింగరేణి యాజమాన్యం - జెన్ కో యాజమాన్యం కలిసి కూర్చుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిచర్ల-2, నైని వంటి బ్లాక్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఫారెస్ట్ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించామని అన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగే నూతన కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.ప్రపంచం మొత్తం ఈ రోజు గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తోంది. సింగరేణి కూడా కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సోలార్ ఎనర్జీ రంగంలోకి వేగంగా అడుగులు వేయాలన్నారు. భవిష్యత్తులో థర్మల్ పవర్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీ వాడకం పెరుగుతుందని అన్నారు. దీనికి అనుగుణంగా సింగరేణి సోలార్ పవర్ ఉత్పత్తిపై మరింత దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.మైనింగ్ రంగంలో సింగరేణి సంస్థకున్న అపారమైన అనుభవం, నిపుణులైన సాంకేతిక శక్తి కేవలం బొగ్గుకే పరిమితం కాకూడదన్నారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీకి అవసరమైన క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ ప్రక్రియలోకి సింగరేణి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు.సింగరేణిని కాపాడుకుంటూ, లాభాల బాట పట్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలైనా అందించడానికి సిద్ధంగా ఉందని డిప్యూటి సీఎం అన్నారు. అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు సమన్వయంతో పనిచేసి సింగరేణి ప్రభను మరింతగా వెలిగించాలని డిప్యూటీ సీఎం అన్నారు.అనంతరం కిష్టారం లో నిర్మించిన క్వార్టర్ల ను డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సింగరేణి డైరెక్టర్లు ఎల్. వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, యం. తిరుమల రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ ఓపెన్ ప్లాట్స్ డ విల్లాస్ సహ-సృష్టికర్త సంధ్యారాణి కొమ్మలపాటి కి ప్రతిష్టాత్మకమైన "నేషనల్ బంగారు నంది అవార్డు -- 2026" అవార్డు అందజేత



కుత్బుల్లాపూర్ జులై 23 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ మరియు ఓపెన్ ప్లాట్స్ విల్లాస్ సహ-సృష్టికర్త సంధ్యారాణి కొమ్మలపాటి గారికి ప్రతిష్టాత్మకమైన "నేషనల్ బంగారు నంది అవార్డు 2026" అందజేయడం జరిగిందిఈ అవార్డును జూలై 19, 2026 ఆదివారం, హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో, జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం బోనాల ప్రత్యేక అవార్డుల కార్యక్రమంలో అందజేశారు.రియల్ ఎస్టేట్ రంగంలో తన నాయకత్వంతో పాటు, ఓపెన్ ప్లాట్స్ విల్లాస్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన సంధ్యారాణి కొమ్మలపాటి పారదర్శకమైన మరియు సాంకేతిక ఆధారిత రియల్ ఎస్టేట్ సేవలను ప్రజలకు అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.వ్యాపార విజయాలతో పాటు, సామాజిక సేవలోనూ ఆమె విశేష సేవలు అందిస్తూ, సమాజ సంక్షేమం, మహిళా సాధికారత, మరియు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోసానుకూలమార్పునుతీసుకువస్తున్నారు.నేషనల్ బంగారు నంది అవార్డు -- 2026" ఆమె నాయకత్వానికి, సేవా భావానికి, సమాజాభివృద్ధికి చేసిన కృషికి లభించిన గొప్ప గుర్తింపుగా నిలిచింది.సంధ్యారాణి కొమ్మలపాటి కి రవీంద్ర భారతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఓపెన్ ప్లాట్సా వస్ డాట్ కంలోప్రాపర్టీని తెలివిగా ఎంచుకోండి... తెలివిగా పెట్టుబడి పెట్టండి. మీ భవిష్యత్తును సురక్షితం చేసుకోండి.ఫోన్ నెంబర్: 73373 17289 / 99593 54255

## దేశానికి ప్రత్యామ్నాయ నాయకునిగా అవతరిస్తున్న రాహుల్ గాంధీ

ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ,నీటిపారుదల,

ఆహార అండ్ పౌర సరఫరాల శాఖ మంత్రి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై(లోకల్ గైడ్ న్యూస్):దేశ రాజకీయాలు నేడు ఒక కీలక మలుపు తిరుగుతున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత ఆకాంక్షలను అర్థం చేసుకోవడంలో, వారి సమస్యలకు పరిష్కారాలు చూపడంలో పూర్తిగా విఫలమైంది. పెరుగుతున్న నిరుద్యోగం, వరుసగా జరుగుతున్న పరీక్షల పేపర్ లీకులు, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి, అవకాశాల కొరత-ఇవన్నీ దేశ యువతలో తీవ్ర నిరాశను కలిగించాయి. ఈ పరిస్థితుల్లో యువతతో బీజేపీ ప్రభుత్వానికి పెరుగుతున్న దూరం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోంది.యువత, విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేపడితే, వారి ఆవేదనను వినాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో, బెదిరింపులతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, భారత రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధం.ఇలాంటి క్లిష్ట సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యువతకు అండగా నిలుస్తూ అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను తన సమస్యలుగా భావించి వారి తరఫున నిర్భయంగా గళమెత్తడం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు రాజీపడని పోరాటం చేయడం ఆయన నాయకత్వంలోని గొప్పతనం.రాహుల్ గాంధీ రాజకీయాలు విద్వేషం, విభజనలపై కాదు; ప్రేమ, న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలపై ఆధారపడి ఉన్నాయి. అందుకే దేశ యువత, మేధావులు, మధ్యతరగతి, సామాన్య ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది. నేడు ఆయన కేవలం ప్రతిపక్ష నాయకుడిగానే కాకుండా, దేశానికి ప్రత్యామ్నాయ నాయకునిగా అవతరిస్తున్నారు.తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, యువత ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ రాజకీయాల లక్ష్యం.దేశ యువతకు మా పిలుపు ఒక్కటే. భయపడవద్దు. మీ హక్కుల కోసం, మీ భవిష్యత్తు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసంప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు సాగండి. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి ఒక కొత్త దిశ, కొత్త ఆశ, కొత్త రాజకీయ సంస్కృతి లభిస్తుందనే విశ్వాసం రోజురోజుకూ బలపడుతోంది.దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. ఆ యువత ఆకాంక్షలకు ప్రతిబింబంగా, ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి నాయకత్వం వహించే ప్రత్యామ్నాయ నాయకునిగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారు. ఈ మార్పును దేశ ప్రజలు హర్షిస్తున్నారని, రానున్న రోజుల్లో ఈ విశ్వాసం మరింత బలపడుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది అన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ ఒకేసారి విడుదల చేయాలి

విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సంక్షేమ హాస్టల్ లు అద్దే భవనం లో కాకుండా సొంత భవనం నిర్మించాలి

ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎం పవన్ చౌహాన్ వంశీ వర్ధన్ రెడ్డి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవంతమైన 'చలో కలెక్టరేట్






( లోకల్ గైడ్ షాద్నగర్ )రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ) రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలో 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. "హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్" అనే నినాదంతో విద్యార్థి హక్కుల సాధన కోసం నాయకులు, విద్యార్థులు కదలివచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్ చౌహాన్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, గత కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా, మొత్తం నిధులను ఒకేసారి విడుదల చేయాలని స్పష్టం చేశారు. బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటం చేసిన ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, పత్లావత్ ఆకాష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా వినోద్ నాయక్, జిల్లా నాయకురాలు పార్వతి, మండల నాయకులు జూనొతల భాను ప్రకాష్, ఆందోజు నిఖిల్, వెంకట్ దుర్గా ప్రసాద్, చందు, క్రిష్, అరవింద్, మధు, హర్షిత్, గణేష్, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి మీ అహంకారపు మాటలు ఆపండి! ప్రజల కష్టాలను అవమానించే హక్కు మీకు ఎవరిచ్చారు?

"ఎకరాలు కొని బకరాలకు అమ్మాలి" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ కొందుర్గు మండలం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.

సీఎం వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి నోటి నుంచి ఇలాంటి అవహేళనకరమైన వ్యాఖ్యలు రావడం అత్యంత దురదృష్టకరం. గజం గజం భూమి కోసం జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బును కూడబెట్టుకునే పేద, మధ్యతరగతి ప్రజలను "బకరాలు"గా సంబోధించడం వారి ఆత్మగౌరవాన్ని అవమానించడమే.ప్రతి ఒక్కరికీ ఎకరాల కొద్దీ భూమి కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత ఉండదు. రెక్కలు ముక్కలు చేసుకుని, చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో గజం భూమి కొనుక్కుని.. అందులో చిన్న ఇల్లు కట్టుకుని గౌరవంగా జీవించాలని కలలు కనే సామాన్య ప్రజలే ఈ రాష్ట్రానికి వెన్నెముక. అలాంటి ప్రజల ఆశలను, వారి కష్టాలను ఎగతాళి చేసేలా ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన అహంకార ధోరణికి నిదర్శనం.

### రేవంత్ రెడ్డి గారు.. మీరు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నది ప్రజలను అవమానించడానికి కాదు.. ప్రజలకు సేవ చేయడానికి!

ప్రజల కష్టాలను పరిహసించడం మానుకుని, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడంపై దృష్టి పెట్టండి. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదు. పేదలు, మధ్యతరగతి ప్రజలు మీకు "బకరాలు" కాదు.. ఈ రాష్ట్రాన్ని నిర్మిస్తున్న కష్టజీవులు! వారి చెమట చుక్కల విలువ మీకు తెలియకపోవచ్చు.. కానీ వారికి మాత్రం తెలుసు. ముఖ్యమంత్రి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

## పేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నారాయణపేట జూలై 23:నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకొన్నారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆదేశానుసారం నారాయ ణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చేయడంజరిగింది.జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పరిశీలకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ జిల్లా కమిటీ చైర్మన్ గా బాలకృష్ణారెడ్డి ఫౌండేషన్, అలాగే అధ్యక్షులుగా నాగేశ్వరరెడ్డి, కార్యదర్శిగా చెన్నారం వెంకటప్ప, కోశాధికారిగా తలప్పలను ఎన్నుకు న్నారు. ఈ కమిటీ ఎన్నికను జిల్లా అడ్హాక్ బాడీ చైర్మన్ కురుమూర్తి గౌడ్ , కన్వీనర్ నర్సిములు, మెంబర్స్ యాదయ్య గౌడ్ చంద్రశేఖర్ అబ్జర్వర్ శెట్టి వెంకటేష,రాష్ట్ర పరిశీల కులు యాదయ్య గౌడ్ , ఉమామహేశ్వరరెడ్డి, కూర్మన్న, అబ్రహం పాల్గొన్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా జి ఆర్ రెడ్డి, ఈదప్ప, సూర్యప్రకాష్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్ల విజయ్ కుమార్ కుమార్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు దామోదర్ రెడ్డి, బండి వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ నితీష్ గౌడ్, బాలరాజు, శ్రీనివాసులు, పిడి లు నర్సిములు, రత్నయ , అనంతసేన, సాయినాథ్, రత్నయ్య ,రవి, రామకృష్ణారెడ్డి, భీంరెడ్డి వేణుగోపాల్, మీనా కుమారి, పర్వీన్, రేణుక ,విష్ణు వర్ధన్ రెడ్డి, రాఘు ల పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త జయకృష్ణ మృతికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంతాపం



( లోకల్ గైడ్ షాద్నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం రాసమల్లగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎత్తిన జయకృష్ణ కరెంట్ షాక్‌కు గురై అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా జయకృష్ణ స్వగ్రామమైన రాసమల్లగూడకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. జయకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన అంజయ్య యాదవ్, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## శిథిలావస్థకు చేరిన కిషన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల భవనం

నూతన భవనం నిర్మించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామ పెద్దల విజ్ఞప్తి



(లోకల్ గైడ్ షాద్నగర్ )కిషన్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనల మధ్య చదువులు కొనసాగిస్తున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవనం దుస్థితిపై తక్షణమే స్పందించి నూతన భవనం నిర్మించాలని కోరుతూ పెద్ద ఎత్తున గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. "ఏ దయ మీ దయ మా మీద లేదు.. ఇంత నిర్లక్ష్యమా? ఇది మీకు తగదు" అంటూ పాఠశాల దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలమైన భవనంలో విద్యార్థులు ప్రతిరోజూ బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సి వస్తోందని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. గత గ్రామపంచాయతీ పాలకుల హయాంలో పాఠశాల మరమ్మతుల కోసం గత ప్రభుత్వం రూ.49 లక్షలు మంజూరు చేసినప్పటికీ, పనులు చేపట్టకుండా ఆ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను తిరిగి పంపించారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా పాఠశాల భవన నిర్మాణం లేదా మరమ్మతులకు చర్యలు తీసుకుని విద్యార్థులకు భద్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ.. పాఠశాల భవనం సమస్యను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ నరసింహులు, ఉప సర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి శ్రీనివాస్, మిద్దెల మల్లారెడ్డి, చిలకమర్రి రాములమ్మ, చించేటి శ్రీనివాస్ గౌడ్, వడ్ల కాశీనాథ్, హరిశంకర్ యాదవ్, దాసరి యాదగిరి, మిద్దెల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం బస్టాండ్లో నలుగురి ప్రయాణికుల సెల్ ఫోన్లు చోరీ



కళ్యాణదుర్గం గోవిందు జులై 23కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్లో బుధవారం ఏకంగా నలుగురి ప్రయాణికుల సెల్ఫోన్లను దొంగలు అపహరించారు. కుందుర్పి, అనంతపురం, రాయదుర్గం, సెట్టూరు మండలాలకు చెందిన సూరి, రమేశ్, హరి, ప్రసాద్ అనే ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్కు వెళ్లారు. వారి సొంత ఊర్లకు వెళ్లడానికి బస్సులు ఎక్కుతున్న సమయంలో సెల్ ఫోన్లు అపహరించారు. గంట వ్యవధిలోనే నలుగురు ప్రయాణికుల సెల్ఫోన్లు చోరీకి గురయ్యాయి.

# గెజిటెడ్ సంతకానికి గంటల నిరీక్షణ..!

పధాన అంశాలు:



కళ్యాణదుర్గం గోవిందు జులై 23 1. సమస్య ఏంటి? ఆధార్ కార్డుల్లో పేరు సవరణ, చిరునామా మార్పు వంటి పనులకు అవసరమైన గెజిటెడ్ అధికారి సంతకం కోసం ప్రజలు కుందుర్పి మండల తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్నారు. కానీ గంటల తరబడి వేచి చూసినా సేవలు అందడం లేదు. 2. ఎవరిపై ఆరోపణలు? డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామి పై ప్రజలు నేరుగా నిర్లక్ష్యం ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వచ్చిన వారిని ఎక్కువసేపు వేచి ఉండాలని చెప్తున్నారని స్థానికులు చెప్తున్నారు. 3. నిరసన: ఎమ్మార్పీఎస్ నాయకుడు జాకీ మంగళవారం ఆధార్ సేవ కోసం వెళ్లి, గెజిటెడ్ సంతకం చేయబోనని చెప్పడంతో కార్యాలయంలోనే కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఫలితం లేకపోయింది. 4. ప్రజలు పడుతున్న ఇబ్బందులు:- పేద, మధ్యతరగతి ప్రజలు రోజువారీ కూలీ పనులు వదులుకుని వస్తున్నారు- ప్రయాణ ఖర్చులు ం సమయం వృధా ం మానసిక ఒత్తిడి- అధికారులు స్పందించడం లేదు5. ప్రజల డిమాండ్: "గంటల తరబడి వేచి చూసినా మా పని అవ్వడం లేదు. ఇది సాధారణ ప్రజలకు అన్యాయం. అధికారులపై చర్యలు తీసుకోవాలి" – బాధితుడు, కుందుర్పిఅధికారులు వెంటనే స్పందించి, సేవలు వేగంగా అందించాలని, బాధ్యత వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విషయం: కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులపై చర్యలు తీసుకోవాలని కోరుతూఅయ్యా,కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గారి నిర్లక్ష్యం వల్ల ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండి తిరిగి వెళ్తున్నారు. ఇది ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది. కావున వెంటనే విచారణ జరిపి, సేవలు వేగంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

## డాక్యుమెంట్ రైటర్స్ "పెన్ డౌన్" కు జె ఎ సి మద్దతు

**జిఓ.ఎంఎస్.ఎన్ఓ:396 ను వెంటనే రద్దు చేయాలి – జేఏసీ చెలిమప్ప**



కళ్యాణదుర్గం గోవిందు జులై 23 కళ్యాణదుర్గం: డాక్యుమెంట్ రైటర్స్ యొక్క ఉపాధిని దెబ్బతీసే జి.ఓ.ఎంఎస్.ఎన్ఓ.396 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం చేపట్టిన "పెన్ డౌన్" నిరసన కార్యక్రమానికి ఎస్.సి ఎస్.టి జె ఎ సి తాలూకా అధ్యక్షులు జేఏసీ చెలిమప్ప సంపూర్ణ మద్దతు తెలిపారు.

**ఈ సందర్భంగా చెలిమప్ప మాట్లాడుతూ...**

396 అనేది పేద, మధ్యతరగతి ప్రజలకు, డాక్యుమెంట్ రైటర్స్ కుటుంబాలకు నేరుగా చేసే అన్యాయం. రిజిస్ట్రేషన్ ప్రక్రియను కార్పొరేట్ లకు,ఆర్.ఎస్.కె కేంద్రాలకు అప్పగించడం వల్ల సామాన్యుడి పని ఇంకా కష్టమవుతుంది. లంచాలు పెరుగుతాయి. ఒకవైపు ఎస్.సి ఎస్.టి లకు భూములు, ఇళ్లు ఇవ్వకుండా... రోవైపు బతుకుతెరువు ఉన్న వారి పొట్ట కొడితే ఎలా? ప్రభుత్వం వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేయాలి. జె ఎ సి తరపున మేము డాక్యుమెంట్ రైటర్స్ ఉద్యమానికి అండగా ఉంటాం. అవసరమైతే కలిసి రోడ్డెక్కుతాం" అని అన్నారు.

**డిమాండ్:**

జి.ఓ.ఏంఎస్.ఎన్ఓ.396 రద్దు చేయాలి. డాక్యుమెంట్ రైటర్స్ ఉపాధిని కాపాడాలి. జేఏసీ చెలిమప్ప ఎస్.సి ఎస్.టీ జె.ఎ.సి తాలూకా అధ్యక్షులు, కళ్యాణదుర్గంమధు జేఏసీ మండల అధ్యక్షుడు కూరాకులపల్లి గోపాల్ కంబదూరు మండల అధ్యక్షులుజేఏసీ నేతలు డ్రైవర్ సురేష్ రవణప్ప తదితరులు మద్దతు తెలిపిన వారిలో ఉండాలి

# ఏలూరు జిల్లాలో 56 మొబైల్ టవర్స్ ఏర్పాటు పూర్తి. ఏలూరు ఎంపీతో కేంద్ర మంత్రి.



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై డిజిటల్ భారత్ నిధి పథకంతో మొబైల్ సిగ్నల్స్ సమస్యకు పరిష్కారం... గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో 2,058 4జి మొబైల్ టవర్ల ఏర్పాటు... ఏలూరు జిల్లాలో ఇప్పటికే 56 టవర్లు పూర్తి, మరిన్ని ఏర్పాటుకు హామీ... లోక్ సభలో ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి సమాచారం. ఢిల్లీ/ డిజిటల్ భారత్ నిధి (డి బి ఎన్ ) పథకం కింద గత ఐదేళ్లలో ఏలూరు జిల్లాలో 56 4జి మొబైల్ టవర్లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర కమ్యూనికేషన్లు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న మొబైల్ టవర్ల నిర్మాణ ప్రాజెక్టులు, వాటి వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బుధవారం లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా గుర్తించబడిన కవరేజ్ లేని గ్రామాలు/ప్రాంతాలలో 4జి మొబైల్ సేవలను అందించడానికి ప్రభుత్వం డిజిటల్ భారత్ నిధి (డి బి ఎన్ ) ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని వివరించారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో 2,058 టవర్ల ద్వారా 4,047 గ్రామాలలో 4జి సేవలు అందించగా, ప్రత్యేకించి ఏలూరు జిల్లాలో 56 టవర్ల ద్వారా 65 గ్రామాలు/ప్రాంతాలకు 4జి మొబైల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ సమస్య తీవ్రంగా ఉన్న దృష్ట్యా 175 మొబైల్ టవర్ల కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వద్ద ప్రతిపాదించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తుచేశారు. సిగ్నల్ నెట్ వర్క్, కనెక్టివిటీ సమస్యల వల్ల ఈ గవర్నెన్స్ సహా బ్యాంకింగ్ సేవలు మరియు ఇతర ప్రభుత్వ, ప్రజా అవసరాలు, గ్రామీణ అభివృద్ధి సేవలు ప్రభావితం అవుతున్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రమంత్రికి వివరించారు. కొన్నిచోట్ల రోడ్డు సౌకర్యం లేకపోవడం, భూ కేటాయింపుల్లో జాప్యం, అటవీ వన్యప్రాణులు మరియు మార్గపు హక్కుల అనుమతులు మొదలైన కారణాలవల్ల కొన్ని ప్రాంతాల్లో పనులు ఆలస్యంగా నడుస్తున్నట్లు చెప్పిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఇటువంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీలో జరిగిన రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టులకు నిరసనగా రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ధర్నా




ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 23 పీసీసీ ఆదేశానుసరం ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో స్థానిక వసంతమహల్ సెంటర్ నందు నిన్న ఢిల్లీ లో జరిగిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల అరెస్ట్ లకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరిగినది ఈ సందర్భం గా రాజనాల మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అరాచకాలకు అద్దం పడుతుంది అని దేశం యువత, మరియు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేవిధం గా నీట్ ప్రశ్నపత్రాలను అనేకసార్లు లీక్ చేసిన పేపర్లతోనే పరీక్షలు నిర్వహించడం మోడీ నిరకుశత్వానికి ప్రతీక అని పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాంతియుతంగా విద్యార్థుల భవిషత్ కోసం నరేంద్రమోడీ నివాసం వద్ద ధర్నా చేస్తుండగా ప్రజాస్వామ విరుద్ధం గా అరెస్ట్ చేయటం హ్య?యమైన చర్య అని త్వరలో మోడీ మూల్యం చెలించుకోక తప్పదని అని పేర్కొన్నారు .ఈ ధర్నా కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప సుబ్రహ్మణ్యం శర్మ, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ గౌడ రంగబాబు, దండుబోయిన చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ బ్లాక్ 2అధ్యక్షులు లంక రామ్మోహన్, బ్లాక్ 1అధ్యక్షులు చెక్క గుప్త, కిసాన్ సెల్ కొమ్మనా సాంబశివరావు, టౌన్ కాంగ్రెస్ యవ్వనం నాగేంద్ర , సాదే బాబూప్రసాద్, లాజర్, వేల్పుల వెంకటేశ్వరావు, సుంకర సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నరేగా నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్





ఏలూరు జిల్లా ,కైకలూరు ,జులై 23 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం కొట్టాడ పంచాయితీ రాజుల కొట్టాడ గ్రామములో నరేగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ . నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడిన అనంతరం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 23 ) ఏలూరు, ఎల్నినో కారణంగా సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రైతులకు సూచించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో బుధవారం పొలాల వద్ద నున్న రైతల వద్దకు వెళ్లి వారి సమస్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎల్నినో కారణంగా జిల్లాలో సాగు, త్రాగునీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నదని, జిల్లా యంత్రాంగం సాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాలిక రూపొందించి అమలు చేస్తున్నదని, అయినప్పటికీ అధిక నీటివినియోగ పంటల నుండి ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రయత్నించాలన్నారు. సాగునీటి లభ్యతపై సవివరంగా కలెక్టర్ రైతులకు తెలియజేసి, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సాగునీటి లభ్యత, ఆరుతడిపంటలపై రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయశాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రామకృష్ణ మాన్యుర్ డిపోని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో యూరియా, డిఏపి ఎరువుల నిల్వలను తనిఖీ, రిజిస్టర్ లను పరిశీలించారు. ఎరువుల నిల్వలను దుకాణంలోని నోటీసు బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. యాప్ ద్వారా మాత్రమే రైతులకు ఎరువులను అందించాలన్నారు. ఎరువులను నిర్దేశించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మినా, అక్రమంగా నిల్వ చేసి, బ్లాక్ మార్కెటింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల జిల్లాలో ఎరువుల పంపిణీని పారదర్శకంగా చేపట్టామన్నారు. జూలై నెలలో యూరియా అవసరాలు 7089 మెట్రిక్ టన్నుల కాగా, 17 వేల 967 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాదులో ఉన్నాయని, అదేవిధంగా డిఏపి 3506 మెట్రిక్ టన్నులకు గాను 5044 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను ఏపిఏఐఎంఎస్ ద్వారా అందిస్తున్నామని, ఇప్పటివరకు 6197 మెట్రిక్ టన్నుల ఏరియా, 1712 మెట్రిక్ టన్నుల డిఏపి అందించామన్నారు. జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణకు ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఇంతవరకు 174 ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి 11 దుకాణాల లైసెన్స్ లు రద్దు చేశామని, 4గురిపై 6ఏ కేసులు నమోదు చేసి, 71 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. 140. 24 లక్షల రూపాయల విలువైన స్టాక్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, తహసీల్దార్ నజీముల్లాషా, ఎంపిడిఓ వాణి , ప్రభృతులు పాల్గొన్నారు.

# టీచరుగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 23విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, వైజ్ఞానిక విషయాలను తెలియచెప్పి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం బుధవారం మండల పరిషత్తు పాఠశాల 4,5 తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పి, వారి నుండి సంతృప్తికరమైన సమాధానాలు రావడంతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం భవిత దివ్యాంగులు పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతచదువులు చదవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలో బోధన, విద్యార్థులు హాజరు, మౌళిక వసతులు, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలు పక్కగా అమలు చెయ్యాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని, ప్రతి విద్యార్థి విద్యలో రాణించేలా ఉపాధ్యాయులు కృషిచెయ్యాలని సూచించారు. పాఠశాల ఉత్తీర్ణ శాతాన్ని మరింత పెంచేలా ఉపాధ్యాయులు కలసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. భవిత దివ్యాంగులు పాఠశాలను: జిల్లా కలెక్టరు సందర్శించారు. దివ్యాంగులు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, వైద్య సేవలు, పునరావాస సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.సెల్విసెల్వి మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్రప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ప్రతి పథకం ప్రతి దివ్యాంగులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కొంతమంది దివ్యాంగులు పెన్షన్ రావడంలేదని నా దృష్టికి తీసుకువచ్చారని, పెన్షన్ మంజూరు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుకునే 20 మంది దివ్యాంగులు ఉన్నారని, వారు ఉన్నత చదువులు చదువుకునే వరకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తుందని స్పష్టం చేశారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ సేవలు అందించాలని, వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, చింతలపూడి ఇఆర్వో వి.వి.యస్.శర్మ, తహశీల్దారు నజీముల్లాషా, యంపిడివో కె.వాణీ, ప్రధానోపాధ్యాయులు షేక్ సాజీధా బేగం, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాక యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్




ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,జులై 23భారత జాతీయ జెండా రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా నిర్వహించనున్న 2 కిలోమీటర్ల త్రివర్ణ పతాక యాత్ర గోడ పోస్టర్‌ను గౌరవ చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆవిష్కరించారు. ఆదివారం, ఆగస్టు 2న జంగారెడ్డిగూడెం పట్టణంలోని బస్టాండ్ నుంచి హైస్కూల్ వరకు నిర్వహించనున్న ఈ త్రివర్ణ



పతాక యాత్రకు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతలపూడి నియోజకవర్గ ముఖ్య నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతీయ జెండా రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య సేవలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని, యువతలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. త్రివర్ణ పతాక యాత్రలో ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, పొల్నాటి బాబ్జి, పరిమి సత్తిపండు, రాజన సత్యనారాయణ, దాకారపు కృష్ణ, మహంకాళి రామ్మోహన్, బొబ్బర రాజ్ పాల్, కుక్కల మాధవరావు, తాడికొండ సుధాకర్, ఆకుల రాకేష్, అన్నపురెడ్డి గంగాధర్, తూటికుంట రాము, వీరాంజనేయులు, సింహాద్రి రాంబాబు, గోవాడ సత్యనారాయణ, నులకాని చందు, యాతం సుదీర్, కర్పూరం వెంకన్న, విష్ణు, సొలస రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ని అవమానపరిసిన వారికి

**10 లక్షల రూపాయల జరిమానా విధించాలివారి కుటుంబంలో ఎవరైనా ఉద్యోగస్తులు ఉంటే వారిని ధుల నుండి వెంటనే సస్పెండ్ చేయాలి అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాం. కీసర సర్కిల్**



,జవహర్ నగర్ జులై 23 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి స్థానిక జవహర్ నగర్ బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం పై కూర్చొని అవమానపరిచిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పి అంబేద్కర్ కు పాలాభిషేకం చేసి నిరసనను తెలియజేస్తూ మరొకసారి ఎవరైనా అంబేద్కర్ పై అవంచిత వాక్యాలు చేయడం గాని అంబేద్కర్ కి అవమానం జరిగేలా ప్రయత్నించిన వారికి తమిళనాడులో తీసుకున్న నిర్ణయం ,తెలంగాణ ప్రభుత్వం కూడా నేరస్తునికి 10 లక్షల రూపాయల జరిమానా తన కుటుంబంలో ఎవరైతే ఉద్యోగస్తులు ఉన్నట్లయితే వారిని విధుల నుంచి తొలగించే నిర్ణయం తీసుకోవాలని జవహర్ నగర్ నాయకులు కార్యకర్తలు కుల సంఘాలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కారింగుల శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ , రావులకోరు నరసింహ గౌడ్, మాజీ ఉపసర్పంచ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మండల సురేందర్, మొగలిపాక పరశురాములు, కల్లెపెల్లి సదానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బిఎస్పి పార్టీ నాయకులు బిర్రు యాకస్వామి , కొమ్ము ఇలా కాంత్ కలకోట ప్రభాకర్ సంగం కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ వెంకటేష్, మేడం స్వామి, ముక్క నరసింహ, బాబు జగ్జీవన్ రావ్ కమిటీ అధ్యక్షులు,గడిపే సునీల్ , నరేందర్ గండి నర్సయ్య, మాజికో అష్టన్, గండి రామచందర్, మాజీ కార్పొరేటర్,కళాకారులు గజ్జెల్లి రామచందర్, బండ కింది సింగారయ్య, దుర్గేష్ రామ్ నరసయ్య నరేందర్. తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమం లో పాల్గొన్నా వారందరికీ భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశలో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని మహంకాళి భిక్షు కోరుతున్నారు,

# అవినీతి నిరోధక పోస్టర్ ఆవిష్కరణ - తహసీల్దార్ మురళి




అశ్వరావుపేట ఆర్సి/ జులై 23: దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయంలో నూతన తహసీల్దార్ మద్దినేని మురళి అవినీతి నిరోధక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పోస్టర్‌ను కార్యాలయం వెలుపల గోడపై ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిజాయితీతో కూడిన పరిపాలనకు ప్రతి ఉద్యోగి కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా లంచం కోరినా లేదా అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులకు లేదా అవినీతి నిరోధక శాఖకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. అవినీతిని నిర్మూలించడం ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో అవినీతి నిరోధక చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ పోస్టర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## డిగ్రీ కాలేజ్ ముందు ధర్నాలు చేస్తున్న విద్యార్థులు జేపీసీకు మద్దతు తెలిపిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు ,



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మంలో విద్యార్థులు జేపీసీ గత 15 రోజుల నుండి ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ విషయంలో విద్యార్థులు శాంతియుత ర్యాలీ నిర్వహిస్తుండగా నీట్ పేపర్ లీక్ చేసిన సంబంధిత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని రోజులు బట్టి శాంతియుత ర్యాలీలు నిర్వహిస్తున్న విద్యార్థులపై అక్కడున్న ఢిల్లీ ప్రభుత్వ విద్యార్థులపై కఠినంగా లాఠీచార్జి చేసి వారిపై కొన్ని కేసులు పెట్టి వారిని చిత్రహింసలు పెడుతున్నారని తెలుసుకొని ఖమ్మం లో అఖిలపక్ష జేపీసీ వారు ఎస్ ఆర్ & బి జి ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ముందు ఒక్కరోజు దీక్షలో పాల్గొనడం జరిగినది . దీని గాను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలపడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఖమ్మం జిల్లా మహాసేన అధ్యక్షులు మంద సంజీవరావు , ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ , గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్.టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృధ్వి , రాము, శరత్ మరియు తదితరులు .

# ఖమ్మంలో రిటైర్డ్ ఉద్యోగుల ప్రదర్శన




లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం జూలై 23.2026:రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది పెన్షనర్లు ఖమ్మంలో రోడ్ ఎక్కారు. పెన్షనర్ల నుండి డబ్బులు వసూలు చేసి కూడా హెల్త్ కార్డులను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తూ పెన్షనర్లను మానసికంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాల పట్ల వారు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న డి ఎ లను వెంటనే విడుదల చేయాలని పెన్షనర్ల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేస్తూ హెల్త్ కార్డుల అమలులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసించారు. పెన్షనర్ల జిల్లా కార్యవర్గ సభ. ప్రదర్శన అనంతరం ఖమ్మం రోటరీ నగర్ లోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల ప్రయోజనాల సక్రమ విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుందని కొందరు అధికారులు సరైన సమాచారాన్ని సక్రమమైన పద్ధతిలో ముఖ్యమంత్రి వివరించకపోవడం వలన జాప్యం జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని హెల్త్ కార్డుల మంజూరీలో అనేక తప్పులు జరిగాయని వాటిని సవరించడం కోసం ముఖ్యమంత్రి గారితో మాట్లాడటం జరిగిందని అన్నారు. సమగ్ర ప్రయోజనాలు కలిగించే హెల్త్ కార్డులను వారం రోజులలోగా విడుదల అయ్యే విధంగా కృషి చేస్తానని అదే రకంగా ఉద్యోగ పెన్షనర్ల పే రివిజన్ కమిషన్ రిపోర్టును ప్రకటించి అమలు కోసం తన వంతు కృషి చేస్తానని పెండింగ్లో ఉన్న డి ఏ లు విడుదల కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి తోనూ అధికారులతోనూ మాట్లాడడం జరిగిందని తెలిపారు. తాను కూడా పెన్షనర్ల సంఘ సభ్యులు అని పెన్షనర్ల ఇబ్బందులు చాలా అన్యాయమైన మని వాటి పరిష్కారంలో ముందుండి కొట్లాడుతానని రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తన వెంటనే ఉండదని వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఆందోళనకు కూడా సిద్ధమని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి హెల్త్ కార్డు ట్రస్ట్ బోర్డులో మన సంఘ నికి ప్రాతినిధ్యం కల్పించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2024 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వారి ప్రయోజనాలన్నీ విడుదల చేయడంలో తన వంతు కృషి చేశానని ఇంకనూ అనేకమంది పెండింగ్లో ఉన్నాయని వాటికోసం జేఏసీ ద్వారా ఇప్పటికే ప్రాతినిధ్యం చేసి ముఖ్యమంత్రి గారిని స్వయంగా కలిసి వివరించడం జరిగిందని ఒక నెల రోజుల్లో గా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రంలోని 33 జిల్లాలలోని 1,50,000 మంది మన సంఘ సభ్యులు ఆందోళనకు దిగుతామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సంఘ ఐక్యత కోసం కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు మాట్లాడుతూ ఈరోజు జరిగిన కార్యవర్గ సమావేశంలో జిల్లాలోని సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు తల్లాడ ఏన్కూరు వైరా ఎర్రిపాలెం మధిర నేలకొండపల్లి కూసుమంచి తో పాటు ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల ప్రధాన బాధ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారని గత ఆరు నెలల కాలంలో సంఘం నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం వెంటనే పాటించాలని అదే రకంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గల వెల్నెస్ సెంటర్ ను ఆధునికరించాలని పూర్తి కాలం డాక్టర్లు ఉండే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాకుల వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు పి సీతారామయ్య. కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెస్లీ మరియు మహబూబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైస నాగయ్య శ్యామ్ కుమార్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ పూర్ణచంద్రావు ఆర్ వెంకటనారాయణ చెంచు రెడ్డి దుర్గాదేవి జనార్ధన్ కాజా మొయినుద్దీన్ జానయ్య కృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు వజ్రా శ్రీనివాసరావు చల్ది బాబురావు ఉపేందర్ రావ్ నగర నాయకులు రమేష్ సత్యనారాయణ జి వెంకటేశ్వర్లు రమణ యాదవ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చీకుపల్లి వద్ద రాకపోకలు పునరుద్ధరణ



వాజేడు, లొకల్ గైడ్ :-ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి, పెద్దగొల్లగూడెం మధ్య 163వ జాతీయ రహదారిపై ఇసుక వాగు వద్ద కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డును భారీ తూరలతో పునరుద్ధరించారు.3 రోజులుగా నిలిచిపోయిన వాహనాల రాకపోకలు గురువారం నుండి తిరిగి ప్రారంభమయ్యాయి. వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, పోలీసు అధికారుల పర్యవేక్షణలో బ్రిడ్జి నిర్మాణ సంస్థ సిబ్బంది రెండు వరుసల భారీ తూరలు ఏర్పాటు చేశారు. దీంతో తాత్కాలిక వంతెన నిర్మాణం పూర్తయింది.దీంతో ధర్మారం, పేరూరు, చంద్రుపట్ల సహా 25 గ్రామాల ప్రజలతో పాటు తెలంగాణ నుండి ఛత్తీస్గఢ్ కు వాహనాలు, ప్రయాణికుల రాకపోకలు సురక్షితంగా సాగుతున్నాయి. వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ తాత్కాలిక ఏర్పాటు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## జవహర్ నవోదయ కు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 23:ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాలలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష కు అర్హులైన విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూలై 31, 2026 కాగా, ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 శనివారంనిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హతలు 2026--27 విద్యా సంవత్సరంలో నారాయణ పేట జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు 01-05-2015 నుండి 31-07-2017 మధ్య జన్మించి ఉండాల న్నారు. 3వ, 4వ తరగ తులను ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పూర్తిచేసి ఉండాలని పేర్కొన్నారు.జవహర్ నవోదయ విద్యాలయాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబ డుతున్న ప్రతిష్టాత్మక నివాస పాఠశాలలని, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పూర్తిగా ఉచిత విద్య అందిస్తాయని తెలిపారు. విద్యార్థులకు వసతి, భోజనం, పాఠ్యపు స్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలన్నీ ఉచితంగా కల్పించబడతా యని, సీబీఎస్ఈ విధానం లో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతుం దని వివరించారు.గత ఏడాది 605 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 106 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విద్య, పోటీ పరీక్షల దిశగా ప్రత్యేక శిక్షణఅందించబడుతుందని తెలిపారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ లోనేనిర్వహించబడుతుందని, ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసు కునే సమయంలో విద్యార్థి ఫోటో, సంతకం, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రం, చదువుతున్న పాఠశాల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రం, వికలాంగుల ధ్రువీకరణ పత్రం,అలాగే అపర్ ఐడి, పెన్ ఐడి వంటి అవసరమైన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం సీట్లుకేటాయించబడతాయని, అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బాలికలు, దివ్యాం గులకు ప్రభుత్వ నిబంధ నల ప్రకారం రిజర్వేషన్లు అమలులో ఉంటాయని తెలిపారు.అర్హులైన విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని జూలై 31లోగా అధికారిక వెబ్సైట్ప్త్రజూం://ఖుజశీఖుఖు.స్త్రశీజ.ఱఅ లేదా ప్త్రజూం://ఓఎంవణ్ఎం.తీఓఅశ్రీ.స్త్రశీజ.ఱఅ/అజం ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సమాచారాన్ని చేరవేసి, దరఖాస్తు ప్రక్రియ లో అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకుని జవ హర్ నవోదయ విద్యాల యంలో ప్రవేశం పొందేందు కు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంత రం ఇందుకు సంబంధించిన బ్రోచర్ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం

మహిళలు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలి



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధిజూలై-23 (లోకల్ గైల్ తెలంగాణ)మహిళలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని హెల్త్ సూపర్వైజర్ ఎన్ జి ఓ సుబ్రమణ్యం ఎడ్యుకేషనల్ చారి ట్రబుల్ ట్రస్ట్ అనూష రమాదేవిపేర్కొన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఎంజేపీ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అనూష, రమాదేవి లు మాట్లాడుతూ, మహిళలు సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజువారీ పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఆరోగ్యవంతమైన జీవనశైలి ప్రతి మహిళకు ఎంతో అవసరమని, కుటుంబ ఆరోగ్యం కూడా మహిళ ఆరోగ్యంపై నే ఆధారపడి ఉంటుందన్నారు.విద్యార్థినులు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లుపెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, శారీరక వ్యాయామం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పనిలో రాహుల్ గాంధీ కందుల శ్రీనివాస్ మండల అధ్యక్షులు సుల్తానాబాద్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 23 (లోకల్ గైడ్ తెలంగాణ)ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశంగా కీర్తించబడుతున్న భారతదేశ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం తన అవివేకతనాన్ని తెలియజేస్తుందని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,ఎలిగేడు మండల అధ్యక్షులు గాదె రంజిత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్ మండల నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించి అంబేద్కర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై నమ్మకం లేకనే రాహుల్ గాంధీ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని పార్లమెంట్ నడుస్తున్న సందర్భంలో పార్లమెంట్ ఆవరణలో తన గళాన్ని వినిపించాల్సింది పోయి పిరికి పందలాగ యువతను తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో జాతి వ్యతిరేక శక్తులను కూడా కట్టుకొని ప్రపంచంలో భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారిని అపరాధిగా చూపించే ప్రయత్నం చేశారని, కేవలం యువతను అయోమయంలో పడేసి తన రాజకీయ కుటంత్రంలో యువతను బలి పశువు చేసే ప్రయత్నం చేశారని భారత ప్రభుత్వం పార్లమెంట్లో నీట్ పరీక్ష పై చర్చకు సిద్ధంగా ఉన్న రాహుల్ గాంధీ తన స్వార్థపూరిత జాతి వ్యతిరేక విధానాలను ప్రతిబింబించారని విమర్శించారు. జంతర్మంతర్లో క్రాక్రోచ్ పార్టీ చేస్తున్నటువంటి నిరసన దీక్ష కేవలం నీట్ పరీక్ష అవకతవకలపై కాదని యావత్ భారతాన్ని విభజించే ప్రయత్నం అని జాతి వ్యతిరేక నినాదాలు,ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని అలాగే హిందూ దేవి దేవతలను కించపరుస్తూ ఆందోళనకారులు చేస్తున్నటువంటి ఈ దీక్ష కేవలం వారి స్వార్థ రాజకీయాలను తెలియజేస్తుంది తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కి కనీస అవగాహన లేకుండా తన నోటికి వచ్చినట్టు భారత ప్రధాని నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆకాశం వైపు ఉమ్మి వేయడం ఒక్కటేనని, తన పార్లమెంట్ పరిధిలో తన సొంత అనుచరులనే కాపాడుకోలేని చేతగాని దద్దమ్మని పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తన తండ్రి మంత్రి వివేక్ వంశీ అనుచరులను పోలీసులతో అలాగే తమ అనుచరులతో భౌతిక దాడులు చేపిస్తున్నప్పటికీ వారిని కాపాడుకోలేని వంశీ భారత ప్రధానిని విమర్శించడం తన పరిపక్వతలేమికి నిదర్శనం అని ఇంకోసారి మా ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీని విమర్శిస్తే పార్లమెంటులో పరిధిలో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి,బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్,ఎల్లేంకి రాజన్న,లంక శంకర్,ఏగొలపు సదయ్య గౌడ్,పాసేడ్ల రవీందర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,దొంగల శ్రీనివాస్ రెడ్డి,బండారి లత, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి, ఎరవెల్లి అనిల్ రావు,ఎర్రం సంతోష్ రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్,మేకల రాజయ్య, అమరగొండ గంగయ్య,వీరగోని కిరణ్ గౌడ్,కొత్తూరి సంపత్, గుర్రం రమేష్,చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, బుర్ర సతీష్,పొన్నం శ్రీనివాస్,కరెంగుల నవీన్,ఐలవేనా శ్రీనివాస్,దాసరి చందు, వలస సాయికిరణ్, నల్లవెల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మనుపటి బాలకృష్ణ,బూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల దొంగతనం కేసులో 4గురు అరెస్ట్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బూడిద బస్తీలో గొర్రెల దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం బూడిదగడ్డ బస్తీకి చెందిన మహ్మద్ అబ్దుల్లా ॥/శీ వీణ. జానీ, వయసు 35 సం.లు, వృత్తి: ఆటో డ్రైవర్‌బి కు 4 గొర్రెలు,10మేకలు ఉన్నాయని,ప్రతిరోజు ఉదయం 10గంటలకు ఆయన తండ్రి జానీ గొర్రెలు,మేకలను మేతకు తీసుకువెళ్లి సాయంత్రం 5గంటలకు ఇంటికి తీసుకొచ్చేవారని తెలిపారు.ఈనెల 20న సింగరేణి ఫంక్షన్ హాల్ దగ్గర మేతకు తీసుకెళ్లగా సాయంత్రం ఒక ఆడ గొర్రె కనిపించలేదని,చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి ఉంటారని అనుమానించి 21న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.దొంగతనం చేసిన గొర్రె విలువ సుమారు 10వేలు ఉంటుందని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి దొంగతనానికి పాల్పడిన 4గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.చంద్రవెల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ లు మంచర్ల రమేష్,గుజ్జ తిరుపతి,చాకెపల్లి ఆటో డ్రైవర్ కొట్ల వినోద్ కుమార్,మాలాగురిజాల గ్రామానికి చెందిన మరో ఆటో డ్రైవర్ ఎడిగిరాల శంకర్,మూడు ఆటోలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

## బట్టు జ్యోతి పెద్దకర్మకు భారీగా తరలివచ్చిన బంధుమిత్రులు

భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమం... కుటుంబ సభ్యులను పరామర్శించిన సామాజిక, ప్రజా సంఘాల నాయకులు



కుత్బుల్లాపూర్ జులై 23( లోకల్ గైడ్ ప్రతినిధి)బేగంపేట బి.ఎస్. మక్తకు చెందిన కీ.శే. బట్టు జ్యోతి పెద్దకర్మ కార్యక్రమం గురువారం ఆమె స్వగృహంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, ఆత్మీయులు, స్థానిక ప్రజలు, వివిధ సామాజిక సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.జీవితాంతం ఆప్యాయత, ఆత్మీయత, ప్రేమాభిమానాలతో అందరినీ కలుపుకొని జీవించిన బట్టు జ్యోతి సేవలను పలువురు స్మరించుకున్నారు. ఆమె చిరునవ్వు, సౌమ్య స్వభావం, కుటుంబ విలువలు అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. భగవంతుడు ఆమె ఆత్మకు శాశ్వత శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పెద్దకర్మ కార్యక్రమంలో బి.ఎస్. మక్త ఎంఆర్పీఎస్ నాయకులు, బి.ఎస్. మక్త వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతురాలి కుమారుడు రోహిత్, కుమార్తె దీపికతో పాటు కుటుంబ సభ్యులు బట్టు రమేష్ బాబు, బట్టు శ్రీనివాస్, దుర్గాబాయి, బట్టు సుమంత్, బట్టు సుశాంత్, బట్టు కుమార్ బాబు, ప్రమేశ్వరి ఎం శ్రీనివాస్ , గర్నెపూడి రామారావు, శేఖర్ , బొమ్మ రెడ్డి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఆమె చూపిన ప్రేమ, మానవీయ విలువలు, కుటుంబ బంధాల పట్ల ఉన్న అంకితభావం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆమె జ్ఞాపకాలు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సామూహికంగా ప్రార్థించారు.

## వైస్ చైర్మన్ కృషితో 17వ వార్డులో బోర్వెల్ ఏర్పాటు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం17వ వార్డులోని షంషీర్ నగర్ లో ప్రజల మంచినీటి సమస్య తీర్చడానికి వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ గురువారం బోర్వెల్ ఏర్పాటు చేశారు.వార్డులో అనేక సంవత్సరాలుగా ప్రజల ఇబ్బందులను గమనించిన వైస్ చైర్మన్ విద్యుత్ మోటార్ తో కూడిన బోర్ వేయించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతు తమ వార్డులో ఇప్పటివరకు గెలిచిన కౌన్సిలర్లు వార్డు అభివృద్ధిని పట్టించుకోలేదని నీటి సమస్య ఉందని చెప్పినవారు పెడచెవిన పెట్టారని తమ ఇబ్బందులను గమనించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో బోర్వెల్ వేయించిన మున్సిపల్ వైస్ చైర్మన్ సేవలు అభినందనీయమని వారు ప్రత్యేకంగా అభినందించారు.అంతేకాకుండా వార్డులో ప్రజలకు ఎలాంటి సందర్భాలలోనైనా సహాయ సహకారాలు అందించేందుకు ఆయన ఎప్పుడు అందుబాటులో ఉంటున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## డిగ్రీ కాలేజ్ ముందు ధర్నాలు చేస్తున్న విద్యార్థులు జేపీసీకు మద్దతు తెలిపిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు ,



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మంలో విద్యార్థులు జేపీసీ గత 15 రోజుల నుండి ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ విషయంలో విద్యార్థులు శాంతియుత ర్యాలీ నిర్వహిస్తుండగా నీట్ పేపర్ లీక్ చేసిన సంబంధిత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని రోజులు బట్టి శాంతియుత ర్యాలీలు నిర్వహిస్తున్న విద్యార్థులపై అక్కడున్న ఢిల్లీ ప్రభుత్వ విద్యార్థులపై కఠినంగా లాఠీచార్జి చేసి వారిపై కొన్ని కేసులు పెట్టి వారిని చిత్రహింసలు పెడుతున్నారని తెలుసుకొని ఖమ్మం లో అఖిలపక్ష జేపీసీ వారు ఎస్ ఆర్ & బి జి ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ముందు ఒక్కరోజు దీక్షలో పాల్గొనడం జరిగినది . దీని గాను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలపడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఖమ్మం జిల్లా మహాసేన అధ్యక్షులు మంద సంజీవరావు , ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ , గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్.టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృధ్వి , రాము, శరత్ మరియు తదితరులు .

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\